

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా. అన్నమయ్య జిల్లా : సంపుటి : 11 సంచిక : 273 శుక్రవారం 02 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar

రాయలసీమ దశ మార్చేలా

గ్లోబల్ హార్టికల్చర్ హబ్

- లక్ష కోట్లతో బృహత్ ప్రణాళిక
- రాయలసీమను ఫ్రూట్ బౌల్‌గా మార్చే గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు శ్రీకారం
- రూ.1 లక్ష కోట్ల భారీ బడ్జెట్‌తో మూడు దశల్లో ప్రాజెక్టు అమలు
- మదనపల్లెలో నిర్మల, చంద్రబాబు, పవన్ చేతుల మీదుగా పనుల ప్రారంభం
- భారత్‌లోనే తొలి ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటుకు శంకుస్థాపన
- పది జిల్లాల్లో ఉద్యాన సాగు విస్తరణ.. 9.6 లక్షల మంది రైతులకు లబ్ధి



అమరావతి

రాయలసీమ రూపురేఖలను సమూలంగా మార్చే దిశగా రాష్ట్ర ప్రభు త్వం ఒక బృహత్తర ప్రణాళికకు శ్రీకారం చుట్టింది. ఈ ప్రాంతాన్ని దేశానికే 'ఫ్రూట్ బౌల్'గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్' ఏర్పాటుకు అంకురార్పణ చేసింది. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ ప్రాజెక్టు పనులను లాంఛనంగా ప్రారంభించారు. సుమా రు రూ. 1 లక్ష కోట్ల భారీ వ్యయంతో మూడు దశల్లో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ. 40,352 కోట్లు భరించనుండగా, ప్రైవేటు రంగం నుంచి రూ. 60,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలని ప్రభుత్వం లక్ష్యంగా - మిగతా3లో



లక్షలాది యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ

- యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ
- స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన ప్రధాని
- లక్షలాది మంది యువత ఆశయాలకు యూపీఎస్సీ ప్రతీక అని వ్యాఖ్య
- సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలను స్మరించుకున్న ప్రధాని
- భారత పైలట్ స్మిత్ ధైర్యాన్ని కొనియాడిన మోదీ

'డొక్కా సీతమ్మ భోజన పథకం'పై

నిత్యావసర ధరల ప్రభావం

- వేలాది విద్యార్థులకు అవస్థలు
- డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను నిత్యావసర ధరల పెరుగుదల ప్రభావితం చేస్తోంది
- సరకుల ధరలు అనూహ్యంగా తరచూ పెరుగుతుండటం పథకం అమలుపై భారం పడుతోంది.



అమరావతి

బడి పిల్లల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' నిర్వహణ ప్రస్తుతం కత్తిమీద సాములా మారింది. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతుండటం, ప్రభుత్వం నుంచి సకాలంలో నిధులు విడుదల కాకపోవడంతో పథకం అమలు ప్రశ్నార్థకంగా మారుతోంది. వంటనూనె, కందిపప్పు, గ్యాస్, ఉల్లిపాయలు, కూరగాయల ధరలు అనూహ్యంగా పెరుగుతుండటంతో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించడం నిర్వాహకులకు అసాధ్యంగా మారుతోంది. - మిగతా3లో

సీఈసీ రాజీనామా చేయాల్సిందే

- లేదంటే జంతర్ మంతర్ వద్ద మళ్లీ నిరసనలు: దీపేంద్ర వార్నింగ్
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను చేయాలని సీజేపీ డిమాండ్
- లేనిపక్షంలో నిరసనలు చేపడతామని హెచ్చరిక
- అక్టోబర్ 2 నుంచి దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళనలు





ఫారం- 6లో మార్పులకు ఎవరు ఆదేశించారు

- ఈసీపై రాహుల్ గాంధీ ప్రశ్నలు
- ఈసీపై మరోసారి రాహుల్ ప్రశ్నల వర్షం
- ఫారం- 6లో మార్పులు చేయాలని టీసీఎస్‌ను ఎవరు ఆదేశించారన్న రాహుల్
- దానిపై టీసీఎస్‌లో ఎవరు సంతకం చేశారని నిలదీసిన కాంగ్రెస్ అగ్రనేత

నెల రోజుల్లో డీఎస్సీ 2.0



- అధికారులకు మంత్రి నారా లోకేశ్ కీలక ఆదేశాలు
- నెల రోజుల్లో డీఎస్సీ 2.0 నోటిఫికేషన్ విడుదలకు ఆదేశం
- పదో తరగతి ఫలితాల కోసం 'మిషన్ మార్చ్' పకడ్బందీగా అమలు
- యూనివర్సిటీల్లో 1523 అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు
- స్కూల్ డ్రాపౌట్ల నివారణకు 'జీరో డ్రాప్ అవుట్ మిషన్'
- విశాఖలో ఏయూ శతాబ్ది ఉత్సవాల గుర్తుగా ప్రతిష్ఠాత్మక గ్రంథాలయం

డ్వాక్రా రుణంతో

వ్యాపారం

- బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై సుప్రీంకోర్టుకు వెళ్తాం
- స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు లేకుండా గొడ్డలి పార్టీ అడ్డుకుంటోంది
- పేదలకు న్యాయం చేయాలన్న బాధ్యతతో మేం పనిచేస్తున్నాం
- రేపల్లెలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- డ్వాక్రా రుణంతో కిరాణా వ్యాపారం.. వాట్సాప్‌తో ఆర్డర్ల స్వీకరణ



రేపల్లె

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ల అమలుకు సంబంధించిన జీవోను హైకోర్టు కొట్టివేయడంతో న్యాయం కోసం సుప్రీంకోర్టుకు వెళ్తాం అని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. బాపట్ల జిల్లా రేపల్లెలో పేదల సేవలో భాగంగా సీఎం చంద్రబాబు గురువారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 1995లో స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ తీసుకువచ్చాను. గొడ్డలి పార్టీ అధికారంలోకి వచ్చాక దానిని 24 శాతానికి తగ్గించింది. దీంతో 16,800 మంది పదవులు పోయాయి. ఇప్పుడు మళ్లీ - మిగతా3లో



కెప్టెన్ మచ్చర్‌ను చూసి భారతదేశం గర్విస్తోంది

- 174 మంది ప్రాణాలు కాపాడిన కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై ప్రధాని మోదీ ప్రశంసలు
- తీవ్రంగా గాయపడినా ప్రయాణికుల ప్రాణాల కోసం పోరాడిన పైలట్
- విమానాన్ని దారి మళ్లించి సౌదీ అరేబియాలో సురక్షితంగా ల్యాండింగ్
- పైలట్ ధైర్యాన్ని ప్రశంసించిన ట్రంప్

మరో 15 రోజుల్లో ఈశాన్య రుతుపవనాలు రాక

- 'ఎల్ నినో' ఎఫెక్ట్ ఎప్పటి వరకు ఉంటుందంటే?
- భారత వాతావరణ శాఖ కీలక ప్రకటన
- అక్టోబరు 15 నుంచి 21 మధ్య దేశంలోకి ఈశాన్య రుతుపవనాలు వచ్చే ఛాన్స్ ఉందని వెల్లడి
- మరో కొద్ది రోజుల్లో నైరుతి రుతుపవనాలు ముగియనున్నాయన్న ఐఎండీ



డ్వాక్రా రుణంతో వ్యాపారం..

-మొదటిపేజీ తరువాయి

మేం అధికారంలోకి వచ్చాక బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తుంటే గొడ్డలి పార్టీ కోర్టుకు వెళ్లిందీ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసింది. 50 శాతం కంటే రిజర్వేషన్లు పెరగకూడదని కోర్టులో వాదించారు. కోర్టు ఆ జీవోలను కొట్టేసింది. దీనిపై రేపే ఈ సుప్రీం కోర్టులో అప్పీలుకు వెళ్తున్నాం. గడచిన 28 నెలలుగా ప్రతినెలా మొదటి తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో పాల్గొంటున్నాను. 1వ తేదీన అధికారులు, ప్రజాప్రతినిధులు పేదల సేవలో ఉంటున్నారు. చీఫ్ మినిస్టర్ అంటే కామన్ మ్యాన్ అని నేను విశ్వసిస్తున్నాను. ప్రజల కష్టాలు, సమస్యలు తెలుసుకుంటూ పనిచేస్తున్నాను. పేదలకు న్యాయం చేయాలన్న బాధ్యతతో మేం పనిచేస్తున్నాం. ప్రతి నెలా నాలుగు మార్లు ప్రజల ముందుకు వస్తున్నాం. ప్రతి నెలా 1 తేదీన పేదలకు ఆర్థిక భద్రత కల్పించే పెన్షన్ల కార్యక్రమం, 9 తేదీన మీ భూమి-- మీహక్కు కార్యక్రమంలో పాల్గొంటున్నాం. గత పాలకులు సృష్టించిన భూ వివాదాలను పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్నాం. ఇక ప్రతిమూడో శనివారం పర్యావరణాన్ని కాపాడే స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి , 4 శనివారం సంజీవని కార్యక్రమానికి హాజరవుతున్నాను. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని బాధ్యతగా తీసుకుని నిత్యం ప్రజా సేవకులుగా పనిచేస్తున్నాం. గొడ్డలి పార్టీ నేతలు ప్రజలు కొట్టిన దెబ్బకు అలిగి అసెంబ్లీకి కూడా రాకుండా ముఖం చాటేస్తున్నారు. గత పాలకులు అన్ని వ్యవస్థల్నీ భ్రష్టు పట్టించారు. రాష్ట్రాన్ని విధ్వంసం సృష్టించారు. కష్టంతో సంకల్పంతో ఒక్కో మెట్టూ ఎక్కుతూ ఒక్కో ఇటుకా పేరుస్తూ రాష్ట్ర పునర్నిర్మాణం చేస్తున్నాం. సంక్షేమంతో పాటు పీ4 కార్యక్రమం ద్వారా అట్టడుగున 20 స్థాయి మందికి చేయూత అందించేలా చర్యలు చేపట్టాం. బంగారు కుటుంబాలను ఎంపిక చేసి వారి జీవన ప్రమాణాలు పెంచేలా చర్యలు తీసుకున్నాం.

వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా రాజకీయంగా పైకి తీసుకురావటమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.

రేపల్లెలో డ్వాక్రా మహిళ జేజమ్మతో సీఎం చంద్రబాబు ముఖాముఖి



స్వయం సహాయక సంఘాల ద్వారా లభించే రుణాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో చిరు వ్యాపారాలు ప్రారంభించి, ఆధునిక సాంకేతికతను జోడించి వాటిని విస్తరించుకోవాలని ఆయన సూచించారు. బాపట్ల జిల్లా రేపల్లెలో నిర్వహించిన 'పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా' కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా, రేపల్లె పట్టణంలోని 4వ వార్డులో 'శ్రీలక్ష్మి కిరాణా జనరల్ స్టోర్' యజమాని జి. జేజమ్మతో పాటు ఇతర డ్వాక్రా మహిళలతో ముఖ్యమంత్రి ముఖాముఖి నిర్వహించారు. డ్వాక్రా గ్రూప్ బ్యాంక్ లింకేజీ ద్వారా రూ.2 లక్షల రుణం పొంది, తన కిరాణా దుకాణాన్ని విస్తరించినట్లు జేజమ్మ ఈ సందర్భంగా సీఎంకు వివరించారు. 'వన్ ఫ్యామిలీ--వన్ ఎంట్రప్రెన్యూర్' నినాదం తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని ఆమె పేర్కొన్నారు. వినియోగదారుల నుంచి వాట్సాప్ ద్వారా ఆర్డర్లు సేకరించి, తన భర్త శ్రీనివాసరావు సహాయంతో నేరుగా ఇళ్లకే డెలివరీ చేస్తున్నామని తెలపడంతో చంద్రబాబు వారి పనితీరును అభినందించారు. ఇదే క్రమంలో పలువురు డ్వాక్రా మహిళలు తమ వ్యాపార ఆలోచనలను, భవిష్యత్తు ప్రణాళికలను ముఖ్యమంత్రితో పంచుకున్నారు. వాట్సాప్ బిజినెస్ వినియోగంపై మహిళలకు ఉన్న అవగాహనను అడిగి తెలుసుకున్న చంద్రబాబు, నూతన వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకోవాలని వారికి దిశానిర్దేశం చేశారు. అనంతరం, జేజమ్మ మామగారైన వెంకటరావుకు ముఖ్యమంత్రి స్వయంగా వృద్ధాప్య పింఛను అందజేశారు. పర్యటన ముగింపులో ఆయన డ్వాక్రా మహిళలతో కలిసి గ్రూప్ ఫొటో దిగారు.

మద్యం కుంభకోణం విచారణ కీలక మలుపు

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాజకీయాలో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్న వైఎస్సార్సీపీ హయాంలోని మద్యం కుంభకోణం విచారణ కీలక మలుపు తిరిగింది. రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఓఎస్డీ దొడ్డ వెంకట సత్యప్రసాద్‌తో పాటు ఎక్సైజ్ శాఖ మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ వంటి కీలక అధికారులు కోర్టుకు , దర్యాప్తు సంస్థ సెట్ కి ఇచ్చిన వాంగ్మూలాలు సంచలనం రేపుతున్నాయి. ఈ దందా మొత్తం నాటి సీఎంవో కనుసన్నల్లోనే జరిగిందని, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతోనే నిబంధనల ఉల్లంఘ నలు, ముడుపుల వ్యవహారం నడిచిందని వారు వాంగ్మూ లంలో పేర్కొనడం రాజకీయ సంచలనానికి దారితీసింది. అంతేకాకుండా, అంతిమ లబ్ధిదారు జగన్మోహన్ రెడ్డి అని సత్యప్రసాద్ ఏకంగా అప్రూవర్‌గా మారేందుకు సిద్ధమవ్వడం కేసును మరింత ఆసక్తికరంగా మార్చింది.చట్టపరమైన దృక్కోణంలో విశ్లేషిస్తే, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత సెక్షన్ 183 కింద మెజిస్ట్రేట్ ఎదుట నమోదు చేసే అధికారుల వాంగ్మూలానికి న్యాయస్థానంలో చాలా ప్రాధాన్యత ఉంటుంది. పోలీసులకు ఇచ్చే వాంగ్మూలంతో పోలిస్తే, జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ముందు ఇచ్చే వాంగ్మూలాన్ని సాక్షులు లేదా అధికారులు తదనంతరం మార్చడానికి వీలుండదు. కాబట్టి రజత్ భార్గవ, సత్యప్రసాద్ వంటి ఉన్నతాధికారులు తాము ఒత్తిడికి గురయ్యామని , ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకే ఫైళ్లపై సంతకాలు చేశామని మెజిస్ట్రేట్ వద్ద ధృవీకరిస్తే, అది చట్టప్రకారం ప్రధాన నిందితులకు, కుట్రదా రులకు చుట్టుముట్టే బలమైన ప్రాథమిక సాక్ష్యంగా మారు తుంది. కేవలం అధికారుల , సహ నిందితుల వాంగ్మూలా లు మాత్రమే ఒకరిని దోషిగా తేల్చడానికి లేదా ఈ కేసులో వైఎస్ జగన్‌ను ప్రధాన నిందితుడు గా చేర్చి శిక్షపడేలా చేయ డానికి సరిపోవు. భారతీయ సాక్ష్యాధారాల చట్టం ప్రకారం, అప్రూవర్ లేదా ప్రత్యక్ష సాక్షి చెప్పే మాటలకు మద్దతుగా స్వతంత్ర సాక్ష్యాలు తప్పనిసరి. కేవలం ఒక అధికారి సీఎం చెప్పారు అని వాంగ్మూలం ఇచ్చినంత మాత్రాన కోర్టు ఆమోదించదు. ఆ మాటలను నిరూపించేందుకు నాటి సీఎంవో ఫైల్స్, ఐఏఎస్ అధికారులకు పంపిన అంతర్గత మెమోలు, డిజిటల్ సాక్ష్యాలు , సీఎంవో అధికారుల అధికారిక సమీక్షల నిమిత్తం నమోదైన మినిట్స్ ఆఫ్



మీటింగ్ వంటి రికార్డులను దర్యాప్తు సంస్థలు కోర్టు ముందుంచాల్సి ఉంటుంది.ఇక ఈ కేసులో అత్యంత సంక్లిష్టమైన అంశం ? నగదు లావాదేవీల నిరూపణ . లిక్కర్ స్కామ్‌లో వేల కోట్ల రూపాయల ముడుపులు మారాయని ఆరోపిస్తున్నప్పుడు, ఆ డబ్బు ఎక్కడి నుండి బయలుదేరింది, ఏ హవాలా, బ్యాంకింగ్ మార్గాల ద్వారా పయనించింది, చివరకు అది జగన్మోహన్ రెడ్డికి లేదా ఆయన కుటుంబ సంస్థలకు, ట్రస్టులకు ఎలా చేరింది అనే విషయాన్ని పక్కాగా నిరూపించాల్సి ఉంటుంది. ఒకవేళ కేవలం అధికారులు రూ. 3200 కోట్లు జగన్‌కు చేరాయి అని వాంగ్మూలంలో చెప్పినప్పటికీ, దానికి సంబంధించిన ఫైనాన్షియల్ ట్రయిల్, ఆస్తుల జప్తు లేదా డిజిటల్ ప్రూఫ్స్ చూపించకపోతే, కేసు విచారణ దశలో చెల్లాచెదురయ్యే ప్రమాదం ఉంది. ప్రస్తుతం సిట్ , దర్యాప్తు సంస్థలు అనుసరిస్తున్న వ్యూహం ప్రకారం.. ముందస్తుగా అధికారుల నుంచి కుట్ర కోణాన్ని సేకరించి, ఆ తర్వాత ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్, మనీ లాండరింగ్ కోణాల్లో నిధులను వెలికితీసే పనిలో ఉన్నారు. అధికారులను బెదిరించి లేదా ఒత్తిడి తెచ్చి సీఎంవో బాధ్యత వహించేలా నిర్ణయాలు తీసుకున్నారని ఆధారాలు లభిస్తే, కుట్రలో భాగస్వామిగా, లబ్ధిదారుగా జగన్‌ను కేసులో ం1గా చేర్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి మాజీ అధికారుల వాంగ్మూలాలు కేసును మలుపు తిప్పిన మాట నిజమే అయినా, అది జగన్మోహన్ రెడ్డి అరెస్టు లేదా ం1గా మార్చేందుకు కేవలం ఒక సపోర్టింగ్ పిల్లర్ మాత్రమే. ఈ వాంగ్మూలాల ఆధారంగా ప్రభుత్వం, సీఐడీ లేదా సిట్ బృందాలు క్షేత్రస్థాయిలో ఎంతవరకు పక్కాగా నగదు మార్పిడి రికార్డులు, డిజిటల్ ఆధారాలు, హవాలా లింకులను కోర్టు ముందు ఉంచుతాయో అనే దానిపైనే ఈ కేసు భవిష్యత్తు మరియు జగన్ లీగల్ భాగస్వామ్యం ఆధారపడి ఉంటుంది

రబీలో మెట్ట పంటల సాగుపై కిసాన్ గోష్టి

తక్కువ నీటితో మెట్ట పంటలు సాగు చేసుకోవాలి : వ్యవసాయ అధికారులు

ఆత్మకూరు: ఎల్‌నినో ప్రభావంతో రబీ సీజన్‌లో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు తక్కువ నీటితో సాగు చేసే మెట్ట పంటలను ఎంచుకోవాలని జిల్లా వనరుల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ చెన్నయ్య సూచించారు. రబీ సీజన్‌లో పంటల ఎంపిక, సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు కిసాన్ గోష్టి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నంద్యాల వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త మోహన్ విష్ణువర్ధన్ మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితుల్లో వివిధ పంటల్లో పాటించాల్సిన సమగ్ర యాజమాన్య పద్ధతులను వివరించారు. శాస్త్రవేత్త అరుణ్ కుమార్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులను ముందుగానే అంచనా వేసుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవడం ద్వారా పెట్టుబడి ఖర్చులను తగ్గించడంతో పాటు పంట నష్టాలను నివారించవచ్చని తెలిపారు.తక్కువ నీటి లభ్యత ఉన్న ప్రాంతాల్లో వరి వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా మినుము, శనగ, జొన్న, వేరుసెనగ, కుసుమ తదితర మెట్ట పంటలను సాగు చేయాలని సూచించారు. విత్తనాల ఎంపిక, విత్తన శుద్ధి, సరైన సమయంలో విత్తడం, ఎరువుల వినియోగం, కలుపు నివారణ వంటి అంశాల్లో శాస్త్రీయ



పద్ధతులను పాటించాలని తెలిపారు.వర్షపు నీటిని పొలాల్లో నిల్వ చేసుకునేందుకు పంట అవశేషాలు, చిన్న నీటి కుంటలు, పొలాల చుట్టూ కాలువలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులు సూచించారు. అంతర పంటలు సాగు చేయడం, పంట అవశేషాలను నేలపై ఉంచడం, అవసరానికి అనుగుణంగా తక్కువ దున్నే పద్ధతులను అవలంబించడం ద్వారా పంటలకు మేలు జరుగుతుందని తెలిపారు.రైతులు నాణ్యమైన ధ్రువీకరించిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసి తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని సూచించారు. చీడపీడలను తొలి దశలోనే గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని, రసాయన మందులను విచక్షణారహితంగా వినియోగించకుండా వ్యవసాయ అధికారుల సూచనల మేరకు సరైన మోతాదులోనే వినియోగించాలని తెలిపారు.రాయితీపై విత్తనాలు అందుబాటులో ఉన్నాయిఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు కే. హేమలత మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలో భాగంగా రైతులకు రాయితీపై మినుము, కంది, కొర్ర విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నాలుగు కిలోల విత్తనాల ప్యాకెట్ రూ.103.50కు, శనగ విత్తనాలు 35 శాతం రాయితీపై కిలో రూ.58.50కు అందుబాటులో ఉన్నాయని వివరించారు.జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో స్వల్పకాలిక రకాలను సాగు చేసుకోవాలని సూచించారు. వెలుగోడు మండల వ్యవసాయ అధికారి స్వాతి మాట్లాడుతూ ఇప్పటివరకు పంటలు వేయని రైతులు తక్కువ నీటిని వినియోగించే, తక్కువ కాల వ్యవధి కలిగిన పంటలను ఎంచుకోవాలని తెలిపారు. నీటి వసతి ఉండి బెట్ట పరిస్థితులు ఏర్పడినప్పుడు ఆరు సాళ్లకు ఒక లోతు సాలు ఏర్పాటు చేయాలని, లేదా ఒక సాలు విడిచి ఒక సాలు సాగు చేయడం ద్వారా పంటలను కొంతమేర కాపాడుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు, పాములపాడు, వెలుగోడు, కొత్తపల్లి మండలాల వ్యవసాయ శాఖ సిబ్బంది, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

నెల రోజుల్లో డీఎస్సీ 2.0

నెల రోజుల్లోపు డీఎస్సీ 2.0 నోటిఫికేషన్ విడుదల చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని తన నివాసంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. నోటిఫికేషన్ విడుదల నుంచి పోస్టింగ్ ఉత్తర్వుల జారీ వరకు ప్రతి దశలోనూ పూర్తి పారదర్శకత పాటించాలని స్పష్టం చేశారు. ఏపీ రిక్రూట్‌మెంట్ మోడల్‌ను దేశం మొత్తం ఆసక్తిగా గమనిస్తోందని, ఇతర రాష్ట్రాలు మన విధానాలను అనుసరించేలా సమర్థవంతంగా పనిచేయాలని ఆయన సూచించారు. పాఠశాల విద్యలో కీలక సంస్కరణలపై మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా 'మిషన్ మార్చ్' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. బడి మానేసే పిల్లల సమస్యపై సింగపూర్ హోంమంత్రి షణ్ముగం చేసిన సూచనలను ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో 'జీరో డ్రాప్ అవుట్ మిషన్' చేపట్టాలని సూచించారు. డ్రాపౌట్ల నివారణలో సమాజంలోని పెద్దలను, స్థానిక ప్రముఖులను భాగస్వాములను చేయాలని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఉన్నత విద్యారంగంపై కూడా సమీక్షించిన లోకేశ్, రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1,523 అధ్యాపక పోస్టుల భర్తీకి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ, ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ పూర్తయిందని, డిసెంబరులో ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో రాత పరీక్షలు నిర్వహిస్తామని వివరించారు. రాష్ట్రంలో పలు ప్రతిష్ఠాత్మక ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయని, వాటికి అవసరమైన భూమిని గుర్తించాలని మంత్రి సూచించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో విశాఖపట్నంలో పబ్లిక్ లైబ్రరీ భాగస్వామ్యంతో ఒక ప్రతిష్ఠాత్మక గ్రంథాలయాన్ని నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అలాగే, రాష్ట్రవ్యాప్తంగా 125 ఆటిజం సెంటర్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె. శ్యామలరావుతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రాయలసీమ దశ మార్చేలా గ్లోబల్ హార్టికల్చర్ హబ్

-మొదటిపేజీ తరువాయి

నిర్దేశించుకుంది. రాయలసీమ, ప్రకాశం ప్రాంతాల్లోని 10 జిల్లాలకు చెందిన 303 మండలాల్లో ఈ ప్రాజెక్టును అమలు చేయనున్నారు. 'విత్తనం నుంచి ఎగుమతి వరకు' (సీడ్ టు షిప్‌మెంట్) అనే సమగ్ర విధానంతో ఈ హబ్‌ను అభివృద్ధి చేయనున్నారు. దీని ద్వారా ప్రస్తుతం 8.41 లక్షల హెక్టార్లలో ఉన్న ఉద్యాన సాగును మరో 6 లక్షల హెక్టార్లకు విస్తరించాలని ప్రభుత్వం యోచిస్తోంది. వార్షిక ఉత్పత్తిని 222 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 435 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచడం ద్వారా సుమారు 9.6 లక్షల మంది రైతులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరనుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా సాగునీటి వనరులు, డ్రిప్ ఇరిగేషన్, రహదారుల అనుసంధానం, లాజిస్టిక్స్ వంటి కీలక మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించనుంది. మామిడి, అరటి, దానిమ్మ, టమాటాతో పాటు డ్రాగన్ ఫ్రూట్, అవకాడో వంటి విభిన్న తరహా పంటల సాగును కూడా ప్రోత్సహించనున్నారు.

దేశంలోనే తొలి ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్

ఈ కార్యక్రమంలో భాగంగా మదనపల్లెలోనే దేశంలోనే మొట్టమొదటి 'ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్' (ఐఎస్ఏ) ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. పారిశ్రామిక రంగంలో 'ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్' (ఐఎస్‌బీ) తరహాలోనే, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే లక్ష్యంతో ఈ సంస్థ కార్యకలాపాలు సాగించనుంది. రిలయన్స్ సంస్థ భాగస్వామ్యంతో దీనిని ఏర్పాటు చేస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మార్కెట్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాంకేతికతలను ఉపయోగించి ఈ సంస్థ రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తుంది. తద్వారా 'రైస్ బౌల్ ఆఫ్ ఇండియా'గా గుర్తింపు పొందిన ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో 'ఫ్రూట్ బౌల్'గా కూడా నిలపాలన్నది ప్రభుత్వ దృఢ సంకల్పంగా స్పష్టమవుతోంది.

'డొక్కా సీతమ్మ భోజన పథకం'పై నిత్యావసర ధరల ప్రభావం

-మొదటిపేజీ తరువాయి

ఈ ధరల ప్రభావం నేరుగా భోజన నాణ్యతపై పడుతుండటంతో వేలాది మంది విద్యార్థులు



అవస్థలు పడాల్సి వస్తోంది. ప్రస్తుతం మార్కెట్ రేట్లతో నిమిత్తం లేకుండా ప్రభుత్వం పాత పద్ధతిలోనే వంట ఛార్జీలను చెల్లిస్తోంది. 1 నుంచి 5వ తరగతి విద్యార్థికి రోజుకు గరిష్ఠంగా రూ.7, ఆరు నుంచి ఎనిమిదో తరగతి వరకు రూ.10, ఆపై తరగతుల వారికి రూ.17 చొప్పున మాత్రమే ఇస్తున్నారు. మార్కెట్‌లో ఏ వస్తువు ధర చూసినా మండిపోతుంటే, ప్రభుత్వం ఇచ్చే ఈ అరకొర నిధులతో నాణ్యమైన పౌష్టికాహారం ఎలా అందించగలమని నిర్వాహకులు ప్రశ్నిస్తున్నారు. ఎప్పటికప్పుడు మార్కెట్‌ని బట్టి ధరలను సవరించకపోవడమే ఈ దుస్థితికి కారణమని వాపోతున్నారు. అప్పులు తెచ్చి మరీ వంటలు: వైఎస్సార్ కడప జిల్లా వ్యాప్తంగా దాదాపు 60 వేల మందికి పైగా విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. అయితే నిధుల విడుదల విషయంలో అధికారులు చూపుతున్న నిర్లక్ష్యం పథకం పాలిట శాపంగా మారింది. జిల్లాలో గత 3 నెలలుగా వంట ఛార్జీల బకాయిలు చెల్లించలేదు. బిల్లులు రాకపోయినా, విద్యార్థులు ఆకలితో అలమటించకూడదనే ఉద్దేశంతో వంట కార్మికులు అప్పులు తెచ్చి మరీ వంటలు వండుతున్నారు. నెలల తరబడి బిల్లులు రాకపోతే వడ్డీలకు తెచ్చి ఎంతకాలం భారం మోయాలని వంట కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఒకేసారి ధరలను ఖరారు చేయడం కాకుండా, మార్కెట్ ధరలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు మెనూ ఛార్జీలను సవరించాలని క్షేత్రస్థాయి నిర్వాహకులు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ (జేసీ) నేతృత్వంలో తరచూ మార్కెట్ ధరలపై సమీక్ష జరిపి, వంట ఛార్జీలను పెంచాలని కోరుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేయకపోతే, మధ్యాహ్న భోజన పథకం మరింత కుంటుపడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

విశాఖలో మల్లారెడ్డి వర్సిటీ

విశాఖపట్టణం : తెలంగాణలో బలమైన ఇంజనీరింగ్, మెడికల్ , ప్రైవేట్ విశ్వవిద్యాలయ వ్యవస్థను నిర్మించిన బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి చామకూర మల్లా రెడ్డి.. ఇప్పుడు తన దృష్టిని ఆంధ్రప్రదేశ్ వైపు సారిస్తున్నారు. తెలంగాణలో మల్లా రెడ్డి యూనివర్సిటీ'తో పాటు డీమ్డ్ విశ్వవిద్యాలయ హోదాతో విద్యా రంగాన్ని ఏలిన మల్లా రెడ్డి గ్రూప్, ఆంధ్రప్రదేశ్‌లో తన విద్యా వ్యాపారాన్ని అత్యంత వేగంగా విస్తరిస్తోంది. ఏపీలోని ప్రధాన నగరాలు, ఉమ్మడి జిల్లాలను లక్ష్యంగా చేసుకుని రీజినల్ క్యాంపస్‌లు, శాటిలైట్ క్యాంపస్‌లు , ఆఫ్-క్యాంపస్ సెంటర్ల ఏర్పాటుకు మల్లా రెడ్డి విద్యా సంస్థల యాజమాన్యం ప్రణాళికలను వేగవంతం చేసింది.ఈ విస్తరణ ప్రణాళికలో భాగంగా ఏపీ ఐటీ, ఆర్థిక రాజధాని విశాఖపట్నంలో మల్లా రెడ్డి డీమ్డ్ యూనివర్సిటీ ఆఫ్-క్యాంపస్ పేరుతో భారీ ఆఫ్-క్యాంపస్ సెంటర్‌ను ఇప్పటికే ప్రారంభించారు. యూజీసీ అనుమతులతో ఏర్పాటు చేసిన ఈ క్యాంపస్‌లో ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, హెల్త్‌కేర్ విభాగాల్లో అత్యాధునిక కోర్సులను ఆఫర్ చేస్తున్నారు.

కమల్ అమృత్ వాణి-273

కౌతూహలం జ్ఞానబీజం ప్రశ్నాస్తస్య
జలప్రదాః
జిజ్ఞాసోర్వర్ధతే బుద్ధిః సత్యమార్గః ప్రకాశతే।
తాత్పర్యం. కుతూహలం మనలో జ్ఞానాన్ని మేల్కొలిపే విత్తనం."ఎందుకు?", "ఎలా?", "ఏమిటి?"అనే ప్రశ్నలు మన ఆలోచనలకు కొత్త ద్వారాలను తెరుస్తాయి.ప్రశ్నించడం తెలియనివాడు తెలిసినదానికే పరిమితమైపోతాడు.తెలుసుకోవాలనే తపన ఉన్నవాడు ప్రతి అనుభవం నుంచి కొత్త విషయాన్ని గహిస్తాడు.జిజ్ఞాసను నిలుపుకున్న మనసు ఎప్పటికీ ఎదుగుతూనే ఉంటుంది.



✍ కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

ఆర్భాటాలే తప్ప ఆదుకున్నది లేదు

-చిత్రావతికి, చెరువులకు నీరు అందించని వైనం
-సొంత నిధులతో రైతులకు భరోసా కల్పించిన అధినేత జగన్ మోహన్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి
-మంత్రి సవిత మరియు బీటెక్ రవి వ్యాఖ్యలపై మండిపడ్డ వైకాపా నేతలు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 1

కూటమి ప్రభుత్వ ప్రచార ఆర్భాటాలే తప్ప, రైతాంగాన్ని ఆదుకున్నది లేదని, చిత్రావతికి, చెరువులకు నీరు లేని పరిస్థితి నెలకొన్నదని, ఆవద సమయాలలో వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి మరియు ఎంపీ అవినాష్ రెడ్డిలు తన సొంత నిధులతో రైతాంగాన్ని ఆదుకున్నారని లింగాల మండల వైకాపా నేతలు పేర్కొన్నారు. గురువారం లింగాల మండల వైకాపా నేతలు చంద్రశేఖర్ రెడ్డి, బాబు రెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగేంద్ర రెడ్డి, సాయి రెడ్డి, భాస్కర్ రెడ్డిలు తదితరులు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత, పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి లు మతిభ్రమించి మాట్లాడుతున్నారని, రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మారుస్తున్నామని వారు చెబుతున్న మాటలు చూస్తుంటే హాస్యాస్పదంగా ఉన్నదని, రాయలసీమ గురించి పక్కన పెడితే లింగాల మండలానికి సంబంధించిన రైతులకు తెలుగుదేశం పార్టీ ఏం ఓరగ బెట్టారో తెలియజేయాలని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వరుసగా రెండు సంవత్సరాలు గాలివానతో లింగాల మండలంలో వేలాది ఎకరాల అరటిపంట నేలకొరిగి రైతులు నష్టపోవడం జరగగా మంత్రి సవిత తో పాటు పులివెందుల తెలుగుదేశం పార్టీ నాయకులు అరటి పంటలను పరిశీలించారే తప్ప ప్రభుత్వం తరపున రైతులకు ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం అందించలేదని, వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి, వైయస్ అవినాష్ రెడ్డిలు వంట నష్టపోయిన ప్రతి రైతుకు తమ సొంత నిధులతో హెక్టార్కు 20,000 రూపాయలు అందించి రైతులకు భరోసా కల్పించారని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో చిత్రావతి డ్యాంకు సంబంధించి 250 కోట్లతో నాలుగు గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లించి చిత్రావతి జలాశయంలో పది టీఎంసీల నీరు నిల్వ ఉంచారని, చిత్రావతి లో 10 టీఎంసీల నీరు నిల్వ ఉండడంతో సుమారు 1,10,000 ఎకరాల ఆయకట్టుకు సమృద్ధిగా నీరు అందిందని, మీ ప్రభుత్వ హయాంలో చిత్రావతిలో పది టీఎంసీల నీరు ఎందుకు నిల్వ చేయలేకపోయారో సమాధానం చెప్పాలని, మీ హయాంలో కనీసం చెరువులకు నీరు కూడా నింప లేకపోయిన విషయం ఈ ప్రాంత రైతులందరికీ తెలుసునని, చెరువులకు నీరు వదలాలంటే మోటార్లు పనిచేయలేదని, ట్రాన్స్ ఫార్మర్ లు కాలిపోయాయని కుంటి సాకులు చెప్పారని, రైతుల పట్ల చిత్తశుద్ధి ఉన్న ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ట్రాన్స్ ఫార్మర్ లు



ఏర్పాటుచేసి, మోటర్లు రిపేర్ చేయిస్తే వాటికి కనెక్షన్లు ఇవ్వకుండా అడ్డుకున్న చరిత్ర తెదేపా నేతలదని, రైతుల పట్ల మీకు చిత్తశుద్ధి ఉంటే పాపాగ్ని నదిలో యదేచ్ఛగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తుంటే దాని వలన భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతులు ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుంటే వారిపై కేసులు పెట్టించడంతో రైతుల పట్ల మీకు ఉన్న చిత్తశుద్ధి ఏ పాటిదో తెలుస్తోందని, ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ ప్రాంత రైతులకు మేలు చేయాలనుకుంటే గండికోట నుంచి చిత్రావతికి 10 టీఎంసీలు, పైడిపాలెం రిజర్వాయర్ లో 6 టీఎంసీల నీటిని నిల్వ చేయడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల వైకాపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

శిరిడి సాయిబాబాకి విశేష పూజలు

-ప్రత్యేక అలంకరణలో సాయినాధుడు

పులివెందుల అర్బన్ కదిలించే వార్త అక్టోబర్ 1



పులివెందుల వట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినాధునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు

చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలన

-ఐదు రోజుల్లో వర్మీ కంపోస్టు తయారు చేయాలి
-చేశారు.పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించరాదు

-ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి

సింహాద్రిపురం మన జనప్రగతి అక్టోబర్ 01:



సింహాద్రిపురం మండల పరిధిలోని పలు గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను (SWPC షెడ్లను) అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సింహాద్రిపురం మండలంలోని పైడిపాలెం,సుంకేసుల,నంద్యాలంవల్లె గ్రామ పంచాయతీలలోని కేంద్రాలను ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,డివ్యూటీ ఎంపీడీవో నురేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.?ఈ సందర్భంగా వారు కేంద్రాల నిర్వహణ తీరును,తడి-పొడి చెత్త వేరుచేసే విధానాన్ని పరిశీలించారు.అనంతరం పంచాయతీ కార్యదర్శులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ, రాబోయే ఐదు రోజుల లోపల ప్రతి గ్రామ పంచాయతీ నందు తప్పనిసరిగా వర్మీ కంపోస్టు ఎరువును సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించరాదని, సంపద తయారీ కేంద్రాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.?ఈ కార్యక్రమంలో సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,గ్రీన్ అంబాసిడర్లు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి రిజిస్ట్రేషన్లు ఎన్నికల ఎత్తుగడే

-పులివెందులపై కక్షతోనే మెడికల్ కళాశాల సీట్ల రద్దు
-మంత్రి సవిత వ్యాఖ్యలు హాస్యాస్పదం
-పులివెందుల వైకాపా నేతల విమర్శలు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 1




పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ఇంటి రిజిస్ట్రేషన్లు ఎన్నికల ఎత్తుగడలో భాగమేనని, పులివెందులపై కక్షతోనే మెడికల్ కళాశాల కేటాయించిన 50 మెడికల్ సీట్లను కూటమి ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందని పులివెందుల వైకాపా నేతలు విమర్శించారు. గురువారం ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో పులివెందుల మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మైనారిటీ నేత ఓ రసూల్ తదితరులు మంత్రి సవిత వ్యాఖ్యలపై విమర్శలు చేస్తూ లక్షకోట్లు కాదు కదా కూటమి అధికారం లోకి వచ్చాక లక్ష రూపాయలు కూడా పులివెందులకు ఖర్చు చేయలేదని, ఎన్నికల వేళ మాత్రమే పులివెందుల మున్సిపాలిటీ గుర్తుకు వస్తుంది తప్ప చిత్తశుద్ధితో పులివెందుల ప్రజలకు చేసింది శూన్యమని, ఎన్నిరకాలుగా ఇబ్బంది పెట్టినా పులివెందుల ప్రజల మద్దతు తో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ కైవసం చేసుకుంటామని, మునిసిపల్ ఎన్నికల స్టంట్ లో భాగంగానే ఇంటి రిజిస్ట్రేషన్ అంటూ కూటమి నాయకుల డ్రామాలు చేస్తున్నారని, పులివెందులలో 8000 మంది కి ఒక్కరూపాయితో రిజిస్ట్రేషన్ పత్రాలు ఇచ్చిన ఘనత జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందని, పేదలపై అంత మమకారం ఉంటే హౌసింగ్ కాలనీ లో ఇంతవరకు ఒక్క ఇటుక కూడా ఎందుకు కట్టలేకపోయారో తెలపాలని, ఎన్నికలప్పుడు కేవలం ప్రజలను మభ్యపెట్టడానికి మాత్రమే చంద్రబాబు అండ్ కో పులివెందులను వాడుకోవడం తప్పితే మరొకటి లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ వైస్ చైర్మెన్ హఫీజ్, రాష్ట్ర బూత్ కమిటీ నాయకులు చంద్రమౌళి, బిసి నాయకులు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యం,శారీరక

ఎదుగుదలే అంగన్వాడీ కేంద్రాల ముఖ్య లక్ష్యం

-చిన్నారుల ఆరోగ్యమే పరమావధి
-ఘనంగా అంగన్వాడీ ఉత్సవాలు"
-ఐసీడీఎస్ అధికారులు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 01:



గర్భిణులు,బాలింతలు మరియు చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యం,శారీరక ఎదుగుదలే అంగన్వాడీ కేంద్రాల ముఖ్య లక్ష్యమని పులివెందుల ఐసీడీఎస్ అధికారిణి మబూన్ని, సూపర్వైజర్ రాజ్యలక్ష్మి స్పష్టం చేశారు.దేశవ్యాప్త పోషణ్ అభియాన్ అవగాహన కార్యక్రమంలో భాగంగా స్థానిక మారుతీ హాల్ రోడ్డులోని అంగన్వాడీ కేంద్రంలో "అంగన్వాడీ ఉత్సవాలు" ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహార వివరాలను వెల్లడిస్తూ గర్భిణులు,బాలింతలకు నెలకు రెండు విడతలుగా (మొదటి,మూడవ శుక్రవారాల్లో) 3 కేజీల బియ్యం,2 కేజీల రాగి పిండి, 1 కేజీ అటుకులు,1 కేజీ కందిపప్పు,అర కేజీ నూనె,5 లీటర్ల పాలు,25 గుడ్లు,250 గ్రాముల ఖర్జూరాలు,250 గ్రాముల బెల్లం,250 గ్రాముల వేరుశనగ చిక్కీలను ఇంటి వద్దకే అందజేస్తున్నారు అని తెలిపారు.?7 నెలల నుంచి 3 ఏళ్ల లోపు పిల్లలకు నెలకు 2.5 కేజీల బాలామృతం,25 గుడ్లు,2.5 లీటర్ల పాలు పంపిణీ చేస్తున్నారని ?3 నుంచి 6 ఏళ్ల చిన్నారులకు ప్రీ-స్కూల్ కిట్లతో ఆటపాటల విద్యతో పాటు రోజూ వేడి భోజనం,ఒక గుడ్డు,100 మి.లీ.పాలు అందిస్తున్నారని అన్నారు.పిల్లల ఎత్తు, బరువులు పరిశీలిస్తూ లోపాలున్నవారిని 'నవచేతన' యాప్లో నమోదు చేసి వైద్య చికిత్సకు రెఫర్ చేస్తున్నారని అలాగే పీఎంఎంవీవై పథకం కింద మొదటి కాన్పునకు రూ.5,000/-,రెండో కాన్పులో ఆడపిల్ల జన్మిస్తే రూ. 6,000/- ఆర్థిక సాయం అందుతుందని ?కేంద్రంలో ప్రభుత్వం అందించిన పౌల్యూషన్ ఫ్రీ ఇండక్షన్ స్టవ్, స్టీల్ పాత్రలు,ప్లేట్లను పరిశీలించిన అనంతరం అర్హులైన తల్లులందరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.?ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నాగమున్నమ్మ, సలీమా,వద్మావతి,సుధా, హెల్పర్లు తులసి,అమ్మని, వద్మ,సచివాలయ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు,మహిళా పోలీసులు,చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవంలి

-రక్తదానం చేద్దాం- నిండు ప్రాణం కాపాడదాం
-రక్తదాతలకు ప్రశంసా పత్రాలు

వేముల , కదిలించే వార్త అక్టోబర్ 1:



జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (యుసిఐఎల్) మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో యుసిఐఎల్ ఆసుపత్రి ప్రాంగణంలో గురువారం స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని యుసిఐఎల్ జనరల్ మేనేజర్ సుమన్ సర్కార్, చీఫ్ సూపరింటెండెంట్ దినేష్ ఖన్నన్, పర్సనల్ మేనేజర్ పి.కె. నాయక్, ఎస్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ ఈశ్వర్ రావు, మేనేజ్మెంట్ ట్రైనీ మధుమతి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరిదీప్ నాయక్, జనార్దన్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రక్తనిధి కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగమణి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు మొమ్మెల రాజు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వలువురు యుసిఐఎల్ ఉద్యోగులు, సిబ్బంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. రక్తదాతలకు ప్రశంసా పత్రాలు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసవాలు, రక్తహీనత వంటి అత్యవసర



పరిస్థితుల్లో రక్తం ఎంతో అవసరమవుతుందని తెలిపారు. ఒక యూనిట్ రక్తం ద్వారా పలువురి ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన ప్రతి వ్యక్తి క్రమం తప్పకుండా రక్తదానం చేయడం ద్వారా సమాజానికి గొప్ప సేవ చేసిన వారవుతారని అన్నారు. రక్తదానం పల్ల దాత ఆరోగ్యానికి ఎటువంటి హాని కలగదని, శాస్త్రీయ పద్ధతుల్లో సేకరించిన రక్తం అనేక మంది రోగులకు ప్రాణాధారంగా నిలుస్తుందని వివరించారు. యువత స్వచ్ఛంద రక్తదాన ఉద్యమంలో భాగస్వాములు కావాలని, రక్త కొరత లేకుండా చూడడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పిలుపునిచ్చారు. సమాజంలో మానవతా విలువలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని భవిష్యత్తులో కూడా రక్తదానంపై మరింత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో సేవాసమితి పట్టణ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, రక్తనిధి సిబ్బంది లత శైలజ,నవిత, రజిని తదితరులు పాల్గొన్నారు.

నిల్వ నీటిని తొలగిద్దాం -- దోమల వ్యాప్తిని అరికడదాం

-పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధుల నివారణ సాధ్యం
-సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 1



పులివెందుల మండలం పరిధిలోని కణంపల్లె గ్రామంలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది గురువారం ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని క్షుణ్ణంగా పరిశీలించి, దోమల లార్వా ఉన్న ప్రాంతాల్లో అబేట్ ద్రావణాన్ని పిచికారీ చేశారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ.. ప్రజలు తమ నివాసాల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామంలో మురుగు కాలువలు సక్రమంగా పారేలా చూసుకోవాలని, ఇళ్ల ముందు చెత్తాచెదారం పేరుకుపోకుండా నిరంతరం శుభ్రపరుచుకోవాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే డెంగ్యూ, మలేరియా, చికెన్గున్యా వంటి ప్రాణాంతక విషజ్వరాలు దరిచేరకుండా ఉంటాయని స్పష్టం చేశారు. ?ముఖ్యంగా నిల్వ ఉన్న



నీటిలోనే దోమల లార్వా వేగంగా వృద్ధి చెందుతుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ ప్రతి శుక్రవారం తప్పనిసరిగా 'డ్రై డే'గా పాటించి ఇళ్లను, పరిసరాలను పొడిగా ఉంచుకోవాలని తెలిపారు. నీటి తొట్టెలు, ఎయిర్ కూలర్లు, పాత టైర్లు, కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ వ్యర్థాలలో వర్షపు నీరు చేరకుండా ఎప్పటికప్పుడు తొలగించి శుభ్రం చేసుకోవాలన్నారు. దోమల నివారణ, పరిశుభ్రత విషయంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, ఎవరికైనా జ్వరం, ఒళ్లు నొప్పుల వంటి లక్షణాలు కనిపిస్తే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ంతా కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త గోపాల్ నాయక్, ఆశా కార్యకర్త శ్రీమతి అంజినమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వెదురుకుప్పంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

-గుండువల్లెలో పెన్షన్ పంపిణీ చేసిన మోహన్ మురళి

చిత్తూరు రూరల్ కదిలించే వార్త 1 అక్టోబర్



వేదురుకుప్పం మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వేదురుకుప్పం టీడీపీ నేత,మాజీ ఎంపీటీసీ మోహన్ మురళి పాల్గొని అవ్వా తాతలకు పెన్షన్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మోహన్ మురళి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చాక పెన్షన్ ను రూ.4000 కు పెంచి, 1వ తేదీనే ఇంటి వద్దకే అందిస్తోందని, చంద్రబాబు గారు, లోకేష్ గారు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఈ పెన్షన్ ఎంతో భరోసా ఇస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యనిర్వాక కార్యదర్శి చెంగల్రాయిరెడ్డి మాట్లాడుతూ అవ్వ తాతలకి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఒక్క వరం లాంటిదని తెలిపారు కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ రెడ్డి,క్లస్టర్ కన్వీనర్ చంద్రబాబురెడ్డి, యూనిట్ కన్వీనర్ భాస్కర్ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్ వరప్రసాద్,నీటి సంఘం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ మనోహర్ నాయుడు, గంటవారిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు మాజీ సర్పంచ్ రాజారెడ్డి,కురివికుప్పం గ్రామ కమిటీ అధ్యక్షుడు నాదమునిరెడ్డి, మాబాంబేడు గ్రామ కమిటీ అధ్యక్షుడు అనిల్, ప్రశాంత్ ప్రశాంత్, వేణు, సచివాలయ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారుం

రక్తదానం ప్రాణదానం -- మహోదానం

-అన్ని దానాలలో రక్తదానం మహోన్నత కార్యక్రమం
-జాతీయ స్వచ్ఛంద రక్తదాన ప్రతిజ్ఞ

పులివెందుల, కదిలించే వార్త అక్టోబర్ 1:





జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు రక్తదానంపై అవగాహన కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి మరియు కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్), ఆర్ ఆర్ సి విభాగం ల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనిత అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ వ్యాఖ్యాత, రొటేరియన్ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం అనేది ప్రాణాలను కాపాడే అత్యంత గొప్ప మానవతా సేవ అని పేర్కొన్నారు. ప్రతి ఆరోగ్యవంతుడు నిరంతరం స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని, ఒక యూనిట్ రక్తం ద్వారా వలువురి ప్రాణాలను రక్షించవచ్చని విద్యార్థినులకు వివరించారు. రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, అత్యవసర పరిస్థితుల్లో రక్తదాతలే ప్రాణదాతలుగా నిలుస్తారని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ శ్రీనిత, అధ్యాపకులు ఓబుల్ రెడ్డి లు మాట్లాడుతూ యువతలో రక్తదానంపై అవగాహన పెరగడం సమాజానికి ఎంతో అవసరమని, విద్యార్థినులు సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని సూచించారు. ప్రభుత్వ సర్వజన ఆసువత్రి ఐసీటీసీ మరియు ఎస్టీఐ కౌన్సిలర్లు వెంకటసుబ్బయ్య, బాదల్ వల్లి లు మాట్లాడుతూ హెచ్ఐవీ, లైంగిక వ్యాధుల నివారణతో పాటు సురక్షిత రక్తదానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అపోహలను విడనాడి స్వచ్ఛంద రక్తదాన ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు మొమ్మెల రాజు మాట్లాడుతూ రక్తదానం ద్వారా అనేక మంది రోగులకు, ప్రమాద బాధితులకు, గర్భిణులకు మరియు అత్యవసర చికిత్స అవసరమైన వారికి ప్రాణాధారంగా నిలవవచ్చనే సందేశాన్ని విద్యార్థుల తో ప్రతిజ్ఞ చేయించారు.తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శివరాం రెడ్డి,ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి,విద్యార్థినులు అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పేదల సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాలి







-అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి: మండల ప్రత్యేక అధికారి రాజ్యలక్ష్మి

-పింఛన్ల కోసం 1,466 దరఖాస్తులు.. గ్రామసభలో పలు సమస్యలను ప్రస్తావించిన ప్రజలు

వేంపల్లె అక్టోబరు 1 (కదిలించే వార్త):

పేదల సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని మండల ప్రత్యేక అధికారి రాజ్యలక్ష్మి అన్నారు. గురువారం వేంపల్లెలోని వైఎస్సార్ సభాభవన్‌లో 'పేదల సేవలో 2.0' కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం 'పేదల సేవలో 2.0' కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. గ్రామాల్లోని సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులతో కలిసి ముందుకు రావాలని కోరారు.

-7,831 పింఛన్లకు రూ.3.56 కోట్లు

వేంపల్లె మండలంలో 7,831 పింఛన్లకు రూ.3.56 కోట్లు పంపిణీ చేసినట్లు రాజ్యలక్ష్మి తెలిపారు. కొత్తగా పింఛన్ల కోసం మండలం నుంచి 1,466 మంది దరఖాస్తు చేసుకోగా, 143 దరఖాస్తులు తిరస్కరణకు గురైనట్లు వెల్లడించారు. అర్హులైన వారికి ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెవెన్యూ సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తహసీల్దార్ శివశంకర్‌రెడ్డి తెలిపారు.

-పాఠశాలల్లో వర్షపు నీటి సమస్య

వేంపల్లెలోని ఉర్దూ గురుకుల పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణాల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని టీడీపీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి, టీడీపీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకెళ్లారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. గ్రామీణ ప్రాంత పాఠశాలలకు స్మార్ట్ కిచెన్ల ద్వారా మధ్యాహ్న భోజనం సకాలంలో అందడం లేదని పలువురు సభలో ప్రస్తావించారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని రాజ్యలక్ష్మి హామీ ఇచ్చారు. పుల్లయ్యతోటలో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలి పుల్లయ్యతోటలో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేసి చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు సేవలు అందుబాటులోకి తీసుకురావాలని టీడీపీ నేత దేవర్ల చంద్రశేఖర్‌రెడ్డి (దిల్ మాంగే) ప్రత్యేక అధికారి రాజ్యలక్ష్మి దృష్టికి తీసుకెళ్లారు. వీధుల్లో పేరుకుపోతున్న చెత్త వేంపల్లెలోని పలు వీధుల్లో చెత్తబండ్లు సక్రమంగా రాకపోవడంతో చెత్త కుప్పలు పేరుకుపోతున్నాయని టీడీపీ నేతలు తక్కెల షరీఫ్, మహమ్మద్ ఆలీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి వీధిలో క్రమం తప్పకుండా చెత్త సేకరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. చెత్త పేరుకుపోవడం వల్ల దుర్వాసనతో పాటు దోమలు, ఈగలు పెరిగి ప్రజారోగ్యానికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. రైతులకు రహదారి ఏర్పాటు చేయాలి బక్కన్నగారిపల్లె రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు సరైన రహదారి లేక ఇబ్బందులు పడుతున్నారని గణేష్‌నాయక్ గ్రామసభలో తెలిపారు. రైతుల రాకపోకలకు అనుకూలంగా మట్టి రహదారి ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. 5 మంది చేనేత కార్మికులకు నేతన్న నేస్తం అందించాలి నేతన్న నేస్తం పథకం కింద అర్హత ఉన్న 25 మంది చేనేత కార్మికులకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.25 వేల ఆర్థిక సహాయం అందలేదని బీసీ నేత డక్కా రమేష్ తెలిపారు. అర్హులైన చేనేత కార్మికులకు నిధులు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని రాజ్యలక్ష్మి హామీ ఇచ్చారు. గ్రామసభలో ప్రజలు ప్రస్తావించిన సమస్యలను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మండల ప్రత్యేక అధికారి రాజ్యలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో డీడీఓ వెంకటసుబ్బయ్య, ఎంపీడీఓ కుళాయమ్మ, డివ్యూటీ ఎంపీడీఓ రమణయ్య, టీడీపీ నేతలు వేమా కుమార్, దేవర్ల చంద్రశేఖర్‌రెడ్డి (దిల్ మాంగే), యాసిన్, తెలుగు యువత ఉపాధ్యక్షుడు గంగాధర్‌రెడ్డి, మహమ్మద్, డక్కా రమేష్, వీరభద్ర, మిలటరీ రెడ్డయ్య, జబిబుల్లా తదితరులతో పాటు డ్వాక్రా మహిళలు, ఉపాధిహామీ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

స్థానిక సమరానికి సిద్ధం కావాలి

కార్యకర్తలకు ఎండాకైనా అండగా ఉంటాం

జమ్మలమడుగులో 'బాబాయి-అబ్బాయి' డబుల్ ట్యాక్స్ పాలన

అధికారం ఉంటే ఆదినారాయణ.. లేకుంటే నిక్కర్ నారాయణ

జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రగుంట్ల కదిలించే వార్త అక్టోబర్ 1

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను రెపరెపలాడించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, నాయకుడు పనిచేయాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రగుంట్లలో నిర్వహించిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ శ్రేణులకు అత్యంత ప్రతిష్టాత్మకమైనవని, ఎన్నికల బరిలో నిలిచే ప్రతి కార్యకర్తకు పార్టీ అన్ని విధాలా అండగా నిలబడుతుందని ఆయన స్పష్టం చేశారు.

ప్రతి స్థానంలోనూ నామినేషన్ వేయాలి

గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించి చేతులెత్తేశారని,కానీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రం కార్యకర్తల పక్షాన నిలబడాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని అవినాష్ రెడ్డి గుర్తుచేశారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, ఎంపీటీసీ,సర్పంచ్ ఎన్నికల్లో ప్రతి చోటా వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయాలని,గెలుపే లక్ష్యంగా పోరాడాలని అధినేత దిశానిర్దేశం చేశారని తెలిపారు.అధికార పార్టీ ఒత్తిళ్లతో నామినేషన్ల సమయంలో పంచాయతీ, వార్డు సెక్రటరీలు అందుబాటులో లేకుండా పోయే ప్రమాదం ఉందని, కాబట్టి కుల గుర్తింపు, ఇంటి పన్ను, నో-డ్యూస్ వంటి పత్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని శ్రేణులకు సూచించారు.



-జమ్మలమడుగులో డబుల్ ట్యాక్స్ వసూళ్లు

స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిపై ఎంపీ అవినాష్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "అధికారంలో ఉంటే ఆదినారాయణ.. ప్రతిపక్షంలో ఉంటే నిక్కర్ నారాయణ" అంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కూటమి పాలనతో ప్రజలు అల్లాడుతుంటే, జమ్మలమడుగు నియోజకవర్గంలో బాబాయి-అబ్బాయి (ఆదినారాయణరెడ్డి,భూపేష్ రెడ్డి) సాగిస్తున్న డబుల్ ట్యాక్స్ వసూళ్లతో ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.సిమెంట్ ఫ్యాక్టరీలు,సోలార్ ప్లాంట్లు, ట్రాన్స్‌పోర్టర్ల నుంచి బలవంతపు వసూళ్లు చేస్తూ నియోజకవర్గాన్ని పీల్చి పిప్పి చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడిగే ధైర్యం లేక పోలీసులను అడ్డం పెట్టుకుని ఎన్నికల్లో గెలవాలని ఎమ్మెల్యే చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



-హామీలను గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం

ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని విమర్శించారు.రైతులకు పంటల బీమా,ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదని, మహిళలకు ఇస్తామన్న ఏడాదికి రూ.18,000, యువతకు నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి వంటి హామీలను తుంగలో తొక్కారని ధ్వజమెత్తారు.

-జగనన్నను మళ్లీ సీఎం చేయడమే లక్ష్యం

జమ్మలమడుగు ప్రాంతాల్లోని పార్టీ శ్రేణులంతా విభేదాలు,వర్గాలు పక్కనపెట్టి సమన్వయంతో ఐక్యంగా పనిచేయాలని కోరారు.మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి,ఇన్‌ఛార్జ్ రామసుబ్బారెడ్డి ఇద్దరూ సమన్వయంతో కార్యకర్తలకు తోడుగా ఉంటారని పేర్కొన్నారు.రాబోయే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కార్యకర్తలకే తొలి ప్రాధాన్యత ఉంటుందని వైఎస్ జగన్ స్పష్టం చేశారని,మళ్లీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

పీవీకేకే పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే -- 2026







అనంతపురం, విద్య, కదిలించే వార్త, అక్టోబర్ 01 :

అనంతపురం రుద్రంపేటలోని పీవీకేకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పాలిటెక్నిక్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ "ఫ్రెషర్స్ డే -- 2026" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపురము వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎన్.వి.ఆర్. జ్యోతి కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థి దశలోనే స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటిని సాధించేందుకు క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. సాంకేతిక విద్యతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, సమయపాలన వంటి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకుంటూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా. పల్లె వెంకట కృష్ణ కిషోర్ మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సాంకేతిక పరిజ్ఞానం, సాఫ్ట్ స్కిల్స్, సృజనాత్మకత, క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంచుకొని దానికి అనుగుణంగా భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవాలని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన ఆధునిక వసతులు, శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను విద్యాసంస్థల ద్వారా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. జి.యస్.యన్. వైభవ్ మాట్లాడుతూ, విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకా శాలను సద్వినియోగం చేసుకొని సాంకేతిక నైపుణ్యాలతో పాటు మానవీయ విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థుల అభివృద్ధికి యాజమాన్యం ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సంగీత కార్యక్రమాలు తదితర ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. నూతన విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఆత్మీయ స్వాగతం పలకడంతో కళాశాల ప్రాంగణంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కళాశాల స్పెషల్ ఆఫీసర్ శ్రీ టి. శ్రీనివాసులు రెడ్డి, యాజమాన్య ప్రతినిధి శ్రీ కె. శ్రీకాంత్ రెడ్డి, ఎన్‌బీఎల్‌జే కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సుబ్బారావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.ం

అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆంజనేయులను పరామర్శించిన శివరామకృష్ణ

కదిలించే వార్త రోద్దం: అక్టోబర్ 1:

రోద్దం మండలం కలిపి గ్రామానికి చెందిన ఆంజనేయులు కాలేయం, మూత్రపిండాల సంబంధిత అనారోగ్యంతో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ తన బృందంతో కలిసి ఆసుపత్రికి వెళ్లి ఆంజనేయులను పరామర్శించారు. ఆంజనేయుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న శివరామకృష్ణ, ఆయనకు మెరుగైన వైద్యం అందించి వీలైనంత త్వరగా ఆరోగ్యం కుదుటపడేలా చికిత్స అందించాలని వైద్యులను కోరారు. అనంతరం ఆంజనేయుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక రాయలసీమ ఉపాధ్యక్షులు చల్లపల్లి ఈశ్వర్, నియోజకవర్గ అధ్యక్షులు రామదాసు, చల్లపల్లి ఓబులపతి, ధనాపురం గోపాల్, కలిపి రమేష్, కలిపి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.





బీసీలకు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు

-బీసీ రిజర్వేషన్ల విషయంలో చంద్రబాబు కుట్ర

-హైకోర్టు సాక్షిగా బట్టబయలు

-రాష్ట్ర బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వరప్రసాద్

పులివెందుల అర్బన్ కదిలించే వార్త అక్టోబర్ 1



బీసీల రిజర్వేషన్ విషయంలో చంద్రబాబు నాయుడు కుట్ర చేశారని, బీసీలకు చంద్రబాబు నాయుడు వెన్నుపోటు పొడిచారని బీసీ రిజర్వేషన్ల విషయంలో చంద్రబాబు ప్రభుత్వం అనుసరించిన విధానం ఇప్పుడు హైకోర్టు తీర్పుతో బట్టబయలైందని రాష్ట్ర బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్, మాజీ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, మాజీ కోఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, వల్లెపు శ్రవణ్ లు అన్నారు. గురువారం పాత ఎమ్మెల్యే కార్యాలయం వద్ద వారు విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నామని గొప్పగా చెప్పిన ప్రభుత్వం ఆ రిజర్వేషన్లను చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా అమలు చేసే విషయంలో ఎందుకు విఫలమైందో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.బీసీలకు నిజంగా న్యాయం చేయాలనే చిత్తశుద్ధి చంద్రబాబు ప్రభుత్వానికి ఉంటే.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట వేస్తున్నామని చెప్పి.. చివరకు న్యాయపరమైన చిక్కులు తలెత్తేలా వ్యవహరించడం బీసీ వర్గాలకు తీవ్ర అన్యాయం చేయడమేనని ఆయన అన్నారు.బీసీ రిజర్వేషన్ల విషయంలో చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపై వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆనాడే స్పష్టంగా హెచ్చరించారని ఆయన గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తుందన్నారు. బీసీలకు న్యాయం జరిగేంత వరకు వైకాపా పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. బీసీల ఓట్లతో గద్దెనెక్కిన చంద్రబాబు నాయుడు బీసీలను చిన్నచూపు చూడడం మంచి పద్ధతి కాదన్నారు. ఏ బీసీలను అయితే విస్మరిస్తున్నావో ఆ బీసీలే నిన్ను మళ్లీ గద్దె దింపేందుకు సిద్ధమవుతారన్నారు. ఇప్పటికైనా బీసీలకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

నగరపాలక సంస్థ పారిశుధ్య కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు.

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 1 అక్టోబర్



తిరుపతిలో స్వచ్ఛత హి సేవలో భాగంగా అక్టోబర్ ఒకటో తారీఖున గురువారం సఫాయిమిత్ర సురక్ష ఈవెన్ సన్మాన్ కార్యక్రమం తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. జయకృష్ణ సూచనల మేరకు నిర్వహించారు. ఇందులో ప్రధానంగా తిరుపతి కార్పొరేషన్ పరిధిలో ఉన్నటువంటి శానిటేషన్ సిబ్బంది ప్రతి ఒక్కరికి మరియు వాళ్ళ కుటుంబ సభ్యులకు అర్బన్ హెల్త్ సెంటర్స్ ద్వారా హెల్త్ చెకప్స్ నిర్వహించడం జరిగింది. ఈ హెల్త్ చెకప్స్ లో వర్కర్స్ యొక్క ఆరోగ్య వాళ్ల పరిస్థితిలో కుటుంబ ఆరోగ్య పరిస్థితులు అన్నిటిని అర్బన్ చెకప్ సెంటర్స్ డాక్టర్స్ ద్వారా నిర్వహించడం జరిగింది. ఇందులో తిరుపతి కార్పొరేషన్ పరిధిలో ఉన్న శానిటేషన్ మరియు యూజీడి వర్కర్స్ అందరికీ కూడా హెల్ప్ చెకప్స్ నిర్వహించడం జరిగింది.

చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలన

-ఐదు రోజుల్లో వర్మీ కంపోస్టు తయారు చేయాలి

-చేశారు.పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించరాదు

-ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి

సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 01:



సింహాద్రిపురం మండల పరిధిలోని పలు గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను (SWPC షెడ్లను) అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సింహాద్రిపురం మండలంలోని పైడిపాలెం, నుంకేసుల,నండ్యాలంపల్లె గ్రామ పంచాయతీలలోని కేంద్రాలను ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,డిప్యూటీ ఎంపీడీవో సురేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.?ఈ సందర్భంగా వారు కేంద్రాల నిర్వహణ తీరును,తడి-పొడి చెత్త వేరుచేసే విధానాన్ని పరిశీలించారు.అనంతరం పంచాయతీ కార్యదర్శులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ, రాబోయే ఐదు రోజుల లోపల ప్రతి గ్రామ పంచాయతీ నందు తప్పనిసరిగా వర్మీ కంపోస్టు ఎరువును సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించరాదని, సంపద తయారీ కేంద్రాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.?ఈ కార్యక్రమంలో సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,గ్రీన్ అంబాసిడర్లు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి

తిరుపతి రూరల్ కదిలించే వార్త అక్టోబర్ 1



తిరుపతిలో కోర్లగుంట పాఠశాలలో మాజీ రాష్ట్రపతి మరియు భారత రత్న డాక్టర్. ఏ.పి.జె.అబ్దుల్ కలాం 95వ జయంతి ఉత్సవాలు సందర్భంగా కలాం స్ఫూర్తి యూత్ కా వికాస్ జరిగాయి తిరువతి భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చ అధ్యక్షుడు ఎస్ మస్తాన్ అధ్వరంలో డ్రాయింగ్ కాంపిటీషన్లు, ఎలెక్ట్రో కాంపిటీషన్ నిర్వహించారు అందులో పాల్గొన్న విద్యార్థులు కు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఇందులో పాల్గొన్న ముఖ్య అతిథులు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గుండాల గోపీనాథ్,, మైనార్టీ మోర్చ జిల్లా జనరల్ సెక్రటరీ అబ్దుల్ రజాక్,, మైనారి మోర్చా మహిళా కార్యదర్శి గున్నజ్ ,మహమ్మద్ అక్రమ్,పొన్న విజయ్ కుమార్, తొండమునాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, ఖ.సుబ్రమణ్యం హెడ్ మాస్టర్ ఎన్ పీ సుగుణ కరెస్పాండెన్స్,వి. నవనీత,కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు

ప్రజా సమస్యపై వెంటనే స్పందించిన తహసీల్దార్

-వైఎస్ మదినాపురం, పక్కిరపల్లెను సంపూర్ణ గృహ పట్టాల హక్కుల కార్యక్రమంలో చేర్చే చర్యలు

వేంపల్లె అక్టోబరు 1 (కదిలించే వార్త):



ప్రజలు తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు చేపట్టారు వేంపల్లె తహసీల్దార్ శివశంకర్‌రెడ్డి. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'సంపూర్ణ గృహ పట్టాల హక్కుల' కార్యక్రమంలో వైఎస్ మదినాపురం, పక్కిరపల్లె గ్రామాలను కూడా చేర్చాలని మాజీ ఎంపీటీసీ రహమతుల్లాఖాన్, ఆయా కాలనీలకు చెందిన ప్రజలు బుధవారం తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం ద్వారా కోరారు.ప్రజల విజ్ఞప్తిపై తహసీల్దార్ శివశంకర్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. వెంటనే రెవెన్యూ అధికారులను ఆయా కాలనీలకు పంపించి సంపూర్ణ గృహ పట్టాల హక్కుల కార్యక్రమానికి సంబంధించిన ప్రక్రియను ప్రారంభించారు. అధికారుల బృందం కాలనీల్లో వివరాలను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టింది.ప్రజలు తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టడంపై మాజీ ఎంపీటీసీ రహమతుల్లాఖాన్, వైఎస్ మదినాపురం, పక్కిరపల్లె కాలనీవాసులు తహసీల్దార్ శివశంకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈదురుగాలులకు నేలకొరిగిన నిమ్మ, అరటి తోటలు

-తాళ్లపల్లె, కుప్పలపల్లెలో రైతులకు భారీ నష్టం.. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు



వేంపల్లె అక్టోబరు 1 (కదిలించే వార్త):

వేంపల్లె మండలంలోని తాళ్లపల్లె, కుప్పలపల్లె గ్రామాల్లో బుధవారం రాత్రి వీచిన బలమైన ఈదురుగాలులు, ఉరుములు, వర్షానికి నిమ్మ, అరటి తోటలు నేలకొరిగాయి. ఒక్కసారిగా వాతావరణం మారడంతో పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారు.బలమైన గాలుల ధాటికి నిమ్మ చెట్లు, అరటి చెట్లు విరిగిపడటంతో పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం పడే పరిస్థితి ఏర్పడింది. ఎంతో శ్రమించి సాగు చేసిన పంటలు చేతికందే సమయంలో ప్రకృతి వైపరీత్యం రూపంలో నష్టం వాటిల్లడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దెబ్బతిన్న పంటలను వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టాన్ని అంచనా వేయాలని రైతులు కోరుతున్నారు. పంట నష్టంపై ప్రభుత్వం ప్రత్యేక సర్వే నిర్వహించి, అర్హులైన రైతులకు నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రకృతి వైపరీత్యంతో నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని, పంట పొలాల్లో జరిగిన నష్టాన్ని అధికారులు నమోదు చేసి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని తాళ్లపల్లె, కుప్పలపల్లె గ్రామాల రైతులు కోరుతున్నారు.

క్రీడా మైదానంలో చైతన్య విద్యార్థుల జోరు!

-ఖో-ఖో, వాలీబాల్, చెన్, యోగా, అథ్లెటిక్స్‌లో సత్తా.. నియోజకవర్గ స్థాయికి వలువురి ఎంపిక



వేంపల్లె అక్టోబరు 1 (కదిలించే వార్త):

మండల స్థాయి క్రీడా పోటీల్లో వేంపల్లి చైతన్య హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటి పలు క్రీడా విభాగాల్లో నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఖో-ఖో, వాలీబాల్, యోగా, చెస్, అథ్లెటిక్స్‌లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.ఖో-ఖో అండర్--14లో బి.శ్రీకాంత్, యు.జగన్, అండర్--17లో ఎస్.మేఘనాథ్, టి.తరుణ్‌సాయి ఎంపికయ్యారు. వాలీబాల్ అండర్--14లో టి.దినేష్, బి.ప్రణీత్, ఎ.పవన్, అండర్--17లో ఎం.అనిరుధ్, ఎ.సిద్ధార్థ, యు.కార్తిక్ నియోజకవర్గ స్థాయికి అర్హత సాధించారు. చెస్ అండర్--14లో ఓ.గీతాశ్రీ, అభినవ్, అండర్--17లో టి.తనుశ్రీ ఎంపికయ్యారు. యోగా అండర్--14లో బి.శ్రీకాంత్ ప్రతిభ కనబరిచారు.అథ్లెటిక్స్‌లోనూ విద్యార్థులు వలు వతకాలు సాధించారు. పి.కాశేశ్వర్, బి.గౌతమ్‌రెడ్డి, సి.నిషిత 100, 200, 400, 1500 మీటర్ల వరుగుల్లో ప్రథమ స్థానాలు సాధించారు. పి.ప్రణీత్ షాట్‌పుట్‌లో ద్వితీయ స్థానం, బి.మైనావతి 100 మీటర్ల పరుగులో ద్వితీయ, షాట్‌పుట్‌లో తృతీయ స్థానాలు సాధించారు. ఎం.గంగ తులసీధర్ 100 మీటర్ల పరుగులో తృతీయ, పి.కాశేశ్వర్ లాంగ్‌జంప్‌లో తృతీయ స్థానాలు సాధించారు. డి.హేమలత 200 మీటర్ల పరుగులో నియోజకవర్గ స్థాయికి ఎంపికైంది.విద్యార్థుల విజయాలపై పాఠశాల చైర్మన్ బి.చక్రపాణి రెడ్డి అభినందనలు తెలిపారు. క్రీడలతో పాటు విద్యలోనూ రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, క్రీడా ఉపాధ్యాయులను అభినందించారు. నియోజకవర్గ స్థాయి పోటీల్లోనూ సత్తా చాటి పాఠశాలకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు

రక్తదానం ఒక గొప్ప సామాజిక సేవ

-షేక్ మహబూబ్ పీరా జన్మదినోత్సవం సందర్భంగా రక్తదానం



పులివెందుల రూరల్ కదిలించే వార్త అక్టోబర్ 1

వైఎస్ఆర్ జిల్లా ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ నేషనల్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైస్ చైర్మన్ మరియు ముస్లిం మైనారిటీ రైట్స్ ఫోరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ శ్రీ షేక్ మహబూబ్ పీరా జన్మదినోత్సవం సందర్భంగా "ప్రాణదాతలు" ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ మహమ్మద్ అక్రమ్ హుస్సేన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్ -- హెల్త్ ఎడ్యుకేషన్ సెల్, షేక్ మహమ్మద్ నసీర్, వైఎస్ఆర్ జిల్లా చైర్మన్, సతీష్, జిల్లా చైర్మన్, సమద్, డైరెక్టర్, సదమ్ తదితరులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ -- పబ్లిక్ రిలేషన్ సెల్, ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్‌కు చెందిన షేక్ మాబు సుభాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, రక్తదానం ఒక గొప్ప సామాజిక సేవ అని, ఒకరి రక్తదానం మరొకరి ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. జన్మదినోత్సవాన్ని సేవా కార్యక్రమంతో నిర్వహించడం ద్వారా సమాజానికి మానవతా సందేశాన్ని అందించామని పేర్కొన్నారు. .

స్వచ్ఛ తిరుపతే లక్ష్యంగా ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి తిరుపతిని ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చాలి కమిషనర్ జయకృష్ణ

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 1 అక్టోబర్



తిరుపతిలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవా 2026 కార్యక్రమంలో భాగంగా బుధవారం వినాయక సాగర్ వద్ద భారీ శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. "ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాథ్" నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఎమ్మెల్యే,కమిషనర్ మరియు స్థానిక నాయకులు, నగరపాలక సిబ్బంది తో కలిసి వినాయక సాగర్ పరిసరాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తా చెదారాన్ని తొలగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాని మోదీ పిలుపు మేరకు, సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరుగుతోంది. తిరుపతిని స్వచ్ఛ తిరుపతిగా, సుందర తిరుపతిగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. నగరపాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17వరకు నగరంలోని 50 డివిజన్లలో శ్రమదాన కార్యక్రమాలు చేపడుతున్నాం. ప్రజలందరూ తడి-పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలి, రోడ్లపై చెత్త వేయకూడదు. తిరుపతిని ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చడమే లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివ్యూటీ కమిషనర్ అమరయ్య, గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, ఎస్ వి బి సి చైర్మన్ శ్రీధర్ వర్మ, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జేబీ శ్రీనివాసులు, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్ర కోటి సదాశివం, మాజీ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, తాతయ్యగుంట గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్ ఏపీయూ ఎఫ్ ఐడిసి డైరెక్టర్ చందన స్రవంతి,, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా స్థాయి యువజనోత్సవాల్లో ట్రిపుల్ఐటీ విద్యార్థుల సత్తా

-మూడు విభాగాల్లో ప్రథమ బహుమతులు.. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

వేంపల్లె, అక్టోబర్ 1 (కదిలించే వార్త):



వైఎస్సార్ కడప జిల్లా స్థాయి యువజనోత్సవాలు--2026లో ఆర్‌జీయూకేటీ--ఏపీ ఆర్‌కే వ్యాలీ విద్యార్థులు సత్తా చాటారు. సెప్టెంబరు 30న యోగి వేమన విశ్వవిద్యాలయంలో నిర్వహించిన పోటీల్లో మూడు విభాగాల్లో ప్రథమ బహుమతులు సాధించారు.డిపార్ట్‌మెంట్ ఆఫ్ యూత్ సర్వీసెస్, స్టెప్ , వైఎస్సార్ కడప ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ఆర్‌కే వ్యాలీ విద్యార్థులు జానపద గీతాలు, జానపద నృత్యం, నుక్కడ్ నాటక్ విభాగాల్లో పాల్గొన్నారు. ఒక్కో విభాగంలో ఏడుగురు విద్యార్థులతో కూడిన బృందాలు ప్రదర్శనలు ఇచ్చి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. కళా, సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు సామాజిక అంశాలపై అవగాహన కల్పించేలా చేసిన ప్రదర్శనలు నిర్వాహకులను ఆకట్టుకున్నాయి.మూడు విభాగాల్లో ప్రథమ స్థానాలు సాధించడంతో విద్యార్థులు విజయవాడలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి యువజనోత్సవాల్లో వైఎస్సార్ కడప జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. డి. కోనప్ప మార్గదర్శకత్వం అందించగా, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో శిక్షణ అందించారు.విద్యార్థుల విజయంపై ఆర్‌కే వ్యాలీ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ ప్రకాష్, పరిపాలనా అధికారి, డీన్లు, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ అభినందనలు తెలిపారు. జిల్లా స్థాయి విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. విజయానికి కృషి చేసిన ఎన్ఎస్ఎస్ విభాగం, ఫైన్ ఆర్ట్స్ విభాగం, అధ్యాపకులు, విద్యార్థులను అభినందించారు.

న్యాయవాదులపై దాడులు చేయడం దారుణం: బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ

కదిలించే వార్త అక్టోబర్ 1:



ధర్మవరం: విజయవాడలో న్యాయవాదులపై దాడి చేయడం దారుణమని, దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ధర్మవరం కోర్టులోని న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణతో పాటు పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ, చట్టం ద్వారా ప్రజలను రక్షించే న్యాయవాదులపై ఇటువంటి దాడులకు పాల్పడటం దారుణమన్నారు. న్యాయవాదులపైనే దాడులు జరిగితే చట్టానికి భద్రత ఎక్కడ ఉందని ప్రశ్నించారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ఆర్‌కే వ్యాలీలో నూతన స్టాట్యూటరీ అధికారుల నియామకం

-విద్యా, పరిపాలన, విద్యార్థి సంక్షేమ బాధ్యతలు అప్పగింత

వేంపల్లె అక్టోబరు 1 (కదిలించే వార్త):



ఆర్‌జీయూకేటీ--ఏపీ ఆర్‌కే వ్యాలీ క్యాంపస్‌లో విద్యా, పరిపాలనా, విద్యార్థి సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు నూతన స్టాట్యూటరీ అధికారులను నియమించారు. ఈ మేరకు గురువారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు.అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా సి ఎస్ ఈ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. చ. రత్నకుమారి, డీన్ ఆఫ్ అకడమిక్స్‌గా ఎం ఎం ఈ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. షేక్ మహబూబ్ జిలానీ, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్--బాలురుగా ఫిజికల్ డైరెక్టర్ పి. వెంకట రమణారెడ్డి, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్--బాలికలుగా ఫిజిక్స్ లెక్చరర్ శ్రీమతి బి. దీపిక బాల నియమితులయ్యారు.ఈ సందర్భంగా క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ ప్రకాష్ నూతన అధికారులకు నియామక ఉత్తర్వుల ప్రతులను అందజేశారు. నూతన బాధ్యతలు స్వీకరించిన వారిని అభినందిస్తూ, విధుల నిర్వహణలో పాటించాల్సిన అంశాలపై సూచనలు, మార్గదర్శకాలు అందించారు. క్యాంపస్ అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ఇదిలా ఉండగా, బాధ్యతల నుంచి రిలీవ్ అవుతున్న అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. పెనుగొండ రవికుమార్, డీన్ ఆఫ్ అకడమిక్స్ డౌండ్కర్ రమేష్ కైలాస్, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డా. జి. వెంకటేష్ అందించిన సేవలను డైరెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. వారి పదవీకాలంలో క్యాంపస్‌కు అందించిన సేవలు, సహకారం, బాధ్యతాయుతంగా నిర్వహించిన విధులను ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.నూతన అధికారులు డైరెక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమకు అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తించి ఆర్‌కే వ్యాలీ అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బోధన బోధనేతర సిబ్బంది నూతన అధికారులకు అభినందనలు, శు భాకాంక్షలు తెలిపారు. రిలీవ్ అవుతున్న అధికారుల సేవలను కూడ అభినందిస్తూ, వారి భవిష్యత్ బాధ్యతల్లో విజయవంతంగ రాణించాలని ఆకాంక్షించారు.

ఈదురుగాలులకు నేలకొరిగిన నిమ్మ, అరటి తోటలు

-తాళ్లపల్లె, కుప్పలవల్లెలో రైతులకు భారీ నష్టం.. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

వేంపల్లె అక్టోబరు 1 (కదిలించే వార్త):





వేంపల్లె మండలంలోని తాళ్లపల్లె, కుప్పలపల్లె గ్రామాల్లో బుధవారం రాత్రి వీచిన బలమైన ఈదురుగాలులు, ఉరుములు, వర్షానికి నిమ్మ, అరటి తోటలు నేలకొరిగాయి. ఒక్కసారిగా వాతావరణం మారడంతో వంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారు.బలమైన గాలుల ధాటికి నిమ్మ చెట్లు, అరటి చెట్లు విరిగిపడటంతో పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం పడే పరిస్థితి ఏర్పడింది. ఎంతో శ్రమించి సాగు చేసిన వంటలు చేతికందే సమయంలో ప్రకృతి వైపరీత్యం రూపంలో నష్టం వాటిల్లడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దెబ్బతిన్న వంటలను వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టాన్ని అంచనా వేయాలని రైతులు కోరుతున్నారు. వంట నష్టంపై ప్రభుత్వం ప్రత్యేక సర్వే నిర్వహించి, అర్హులైన రైతులకు నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రకృతి వైపరీత్యంతో నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని, పంట పొలాల్లో జరిగిన నష్టాన్ని అధికారులు నమోద చేసి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని తాళ్లపల్లె కుప్పలపల్లె గ్రామాల రైతులు కోరుతున్నారు.

రైతు బజార్ కాదు.. రైతును దోపిడీ చేసే బజార్

-కిలో ఉల్లి రూ.35కే విక్రయించాలి.. డా. తులసిరెడ్డి డిమాండ్

వేంపల్లెఅక్టోబరు 1 (కదిలించే వార్త):



రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, తోటపిరె రవీంద్రనాథ్‌రెడ్డి, వేమయ్య, బద్రీనాథ్, ఐచర్ రమణ, చిన్నకో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.ం

రైతు బజార్లు రైతులు, వినియోగదారులకు ప్రయోజనం కల్పించేలా పనిచేయాల్సి ఉండగా, వేంపల్లి రైతు బజార్‌లో రైతులు, వినియోగదారులపై అదనపు భారం పడుతోందని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డా. నర్రెడ్డి తులసిరెడ్డి ఆరోపించారు. గురువారం ఉదయం వేంపల్లి రైతు బజార్‌ను సందర్శించిన ఆయన రైతులు, వినియోగదారులు, చిరు వ్యాపారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ నిత్యావసర సరుకుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా పెరిగాయని విమర్శించారు. రైతు బజార్ల ఏర్పాటు ఉద్దేశం రైతులకు మెరుగైన ధర, వినియోగదారులకు తక్కువ ధరకు నాణ్యమైన సరుకులు అందించడం, మధ్యవర్తుల ప్రమేయాన్ని తగ్గించడమేనని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రైతు బజార్ వ్యవస్థను 1999లో ప్రారంభించినట్లు ప్రభుత్వ జిల్లా వెబ్‌సైట్ పేర్కొంటోంది.వేంపల్లి రైతు బజార్‌లో రైతుల నుంచి బస్తాకు రూ.40, 25 కిలోల టమోటా బాక్సుకు రూ.20 చొప్పున గేట్ ఫీజు వసూలు చేస్తున్నారని తులసిరెడ్డి ఆరోపించారు. అలాగే చిరు వ్యాపారుల నుంచి దుకాణానికి నెలకు రూ.3,000 అద్దెతో పాటు, దుకాణం ముందు వ్యాపారం చేసేందుకు రోజుకు రూ.300 వసూలు చేస్తున్నారని తెలిపారు. ఈ అదనపు వ్యయాల ప్రభావం చివరకు వినియోగదారులపై పడుతోందని అన్నారు.రైతు బజార్‌లో రైతులు, వినియోగదారులకు ప్రయోజనం కలిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వేంపల్లి రైతు బజార్‌లో ఉల్లిని కిలో రూ.35కే అందించే విధానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతులు, వినియోగదారుల సమస్యలపై దృష్టి సారించి రైతు బజార్ల అసలు లక్ష్యాన్ని నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు డా. సుబ్రహ్మణ్యం, పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త ధ్రువకుమార్‌రెడ్డి, వేంపల్లి మండల అధ్యక్షుడు

సి హెచ్ సి లో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ కార్యక్రమం

-వృద్ధుల ఆరోగ్యం మనందరి బాధ్యత"

-సి హెచ్ సి ఇంచార్జ్ శిరీష

కమలాపురం కదిలించే వార్త అక్టోబర్ 01



అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా కమలాపురం నగర పంచాయతీలోని సి హెచ్ సి అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సిహెచ్సి ఇన్చార్జి డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే సిహెచ్ సి లో వృద్ధుల కోసం ప్రత్యేక ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా సిహెచ్ సి లో ఉన్న ప్రతి డాక్టర్లు వృద్ధులకు ఆరోగ్యకరమైన వృద్ధాప్యం, సాధారణ వృద్ధాప్య వ్యాధులు, మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బులు, కీళ్ల సమస్యలు, దంత మరియు నోటి ఆరోగ్యం, పోషకాహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, మందుల సరైన వినియోగం మరియు వ్యాధులను ముందస్తుగా గుర్తించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే జెరియాట్రిక్ ఫిజియోథెరపీ: కీళ్ల నొప్పులు, కండరాల బలహీనత, నడక మరియు సమతుల్యత సమస్యలు, పడిపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఫిజియోథెరపీ మరియు వ్యాయామాల గురించి వివరించారు. మరియుదంత వైద్య సేవలు వృద్ధులకు దంత పరీక్షలు నిర్వహించి, దంత మరియు నోటి పరిశు భ్రతపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా వ్యాధులపై అవగాహన మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బులు, కీళ్ల సమస్యలు తదితర వ్యాధులను క్రమం తప్పకుండా పరీక్షించుకోవడం మరియు వైద్యుల సలహా మేరకు చికిత్స తీసుకోవడం గురించి వివరించారు.ఆరోగ్యకరమైన జీవనశైలి సమతుల్య పోషకాహారం, తగినంత శారీరక శ్రమ, తగిన నిద్ర మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ల తాజుద్దీన్,ఉమ, సల్మా పవన్ ఆసుపత్రి సిబ్బంది వృద్ధులకు ఆరోగ్య అవగాహన కల్పించారు.

తిరుమల, 2026 అక్టోబర్ 01

-తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

తిరుమల కదిలించే వార్త 1 అక్టోబర్





తిరుమల శ్రీవారి భక్తుల దర్శనానికి రద్దీ అధికారుల సమన్వయంతో భక్తులకు మెరుగైన సౌకర్యాలు క్యూలైన్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరాయంగా వర్యవేక్షణ పెరటాసి మాసంతో పాటు వరుస సెలవులు నేపథ్యంలో తిరుమలకు భక్తులు పోటెత్తారు. ఈ నేపథ్యంలో టీటీడీ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరాయంగా సేవలు అందిస్తోంది. వైకుంఠ క్యూ కాంప్లెక్స్ -1,2, నారాయణగిరి షెడ్లు, అక్టోపస్ సర్కిల్ వరకు బయట క్యూలైన్లలో భక్తులకు అందుతున్న సౌకర్యాలను వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో అనునిత్యం వర్యవేక్షిస్తూ భక్తులకు మెరుగైన సేవలు అందిస్తు న్నారు. న్న ప్రసాదం విభాగం, ఆరోగ్య విభాగం, శ్రీవారి సేవా విభాగం, విజిలెన్స్ సిబ్బంది క్యూలైన్లలో భక్తులకు అందుతున్న సౌకర్యాలను నిరంతరాయంగా పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు టీటీడీ ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో క్యూలైన్లలో మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ పరిశు భ్రతకు పెద్ద పీట వేస్తున్నారు. అదేవిధంగా చెత్త పేరుకుపోకుండా నిమిషాల వ్యవధిలో చెత్తను తొలగించి పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు పారిశుద్ధ్య సిబ్బంది విశేష కృషి చేస్తున్నారు. కాగా, శ్రీవారి సేవకులు భక్తుల రద్దీ క్రమబద్ధీకరణకు, టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాలను భక్తులకు నిరంతరాయంగా అందిస్తున్నారు. క్యూలైన్లలో భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా అన్న ప్రసాదాలు, టీ, కాఫీ, పాలు, మజ్జిగ, తాగునీరు పంపిణీ చేస్తున్నారు. అన్న ప్రసాద విభాగం సిబ్బంది అన్న ప్రసాదాలను ఎప్పటికప్పుడు వాహనాల్లో క్యూలైన్ల వద్దకు తరిలించడం జరుగుతోంది. టీటీడీ విజిలెన్స్ విభాగం ఎప్పటికప్పుడు భక్తుల రద్దీని అంచనా వేస్తూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా భక్తులు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నారు. అదేవిధంగా వైద్య విభాగం ఆధ్వర్యంలో మొబైల్ క్లీనిక్ నిరంతరాయంగా తిరుగుతూ అవసరమైన భక్తులక వైద్య సహాయం అందించడం జరుగుతోంది. ఇదిపరకే భక్తు అధిక రద్దీని దృషిలో ఉంచుకుని ఎక్కువ మంది సర్వదర్శనం భక్తులకు శ్రీవారి దర్శనం కల్పించేందుకు అక్టోబర్ 1వ తేదిన వీఐపీ బ్రేక్ దర్శనాలను కూడా టీటీడీ రద్దు చేసిన విషయం విదితమే టీటీడీ అధికారులు, సిబ్బంది, దర్శన క్యూలైన్లను నిరంతరాయంగా పర్యవేక్షిస్తూ రాత్రింబవళ్లు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా శ్రమిస్తున్నారు

రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ధర్మవరం పర్యటన

ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబర్ 01 :



ఉదయం 7:00 గంటలకు ధర్మవరం పట్టణంలోని, మార్కెట్లో నిర్వహించనున్న స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 09:00 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తారు. ఉదయం 11:00 గంటలకు పుట్టపర్తిలోని సాయి ఆరామంలో నిర్వహించే రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ఉ ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ -- వీసీ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. లికావున ఈ కార్యక్రమాలన్నిటిని కవరేజ్ చేయడం కోసం మీడియా మిత్రులందరూ హాజరుకావాలని విజ్ఞప్తి.

కత్తిపూడిలో స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

--హాజరైన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

--ప్రతి మూడు నెలలకు ఒకసారి నియోజకవర్గంలో జాబ్ మేళా

--యువతకు ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం

శంఖవరం, అక్టోబర్ 1 (కదిలించే వార్త) :

కాకినాడ జిల్లా శంఖవరం మండలం కత్తిపూడిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గురువారం జాబ్ మేళా నిర్వహించారు. కత్తిపూడిలోని శ్రీ సీతారామ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈ జాబ్ మేళాకు జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబీ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ చదువుకున్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. నియోజకవర్గంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో సుమారు 16 కంపెనీలు పాల్గొన్నాయని, దాదాపు 700 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ, అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యులు పర్వత సురేష్, ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్, బద్ది రామారావు, గాబు కృష్ణమూర్తి, సాదనాల లక్ష్మీబాబు, తుని ఆత్మ జోన్ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం,శంఖవరం మండలం జనసేన అధ్యక్షఉపాధ్యక్షులు



గాబు సుభాష్, తలపంటి బుజ్జి, తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎరికిరెడ్డి నాగమణి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పర్వత

-వేలంకలో స్వర్గీయ ఎరికిరెడ్డి నాగమణి చిత్రపటానికి పలువురు నివాళులు

-పలువురు నాయకులు కుటుంబ సభ్యులకు పరామర్శ

కిర్లంపూడి,అక్టోబర్ 1 (కదిలించే వార్త) :

కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ఎరికిరెడ్డి నాగమణి కుటుంబ సభ్యులను, వారి అల్లుడు జర్నలిస్ట్ సుబ్బు తుమ్మలను పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, జర్నలిస్టులు పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు. ముందుగా నాగమణి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణ చంద్రప్రసాద్, కిర్లంపూడి తాజా మాజీ ఎంపీపీ తోట రవి, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ సభ్యులు భూపాలపట్నం ప్రసాద్, చదరం చంటిబాబు, జగ్గంపేట ఏఎంసీ డైరెక్టర్ బొదిరెడ్ల సుబ్బారావు, కిర్లంపూడి మండల తెలుగు యువత అధ్యక్షులు గండే కాశీ విశ్వనాథ్, చిల్లంగి యువ నాయకులు కాళ్ళ వెంకటేష్, నాయకులు దాసరి రమేష్, అడబాల శ్రీను, ఉమ్మిత వెంకటరమణ, యల్లపు శివ, ప్రైమ్ 9 టీవీ రిపోర్టర్ ప్రతి శ్రీనివాసరావు (వాసు), ఆర్ టీవీ రిపోర్టర్ బూతుకూరి బాలకృష్ణ (బాలు)తో పాటు పలువురు జర్నలిస్టులు, పలువురు నాయకులు, ఎరికిరెడ్డి కుటుంబం సభ్యులు నాగమణి చిత్రవటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



చంద్రబాబూ! బీసీలను మభ్యపెట్టడానికే 34% రిజర్వేషన్లు జీవోలు తెచ్చారా

-ఒమ్మి రఘురామ్,రాష్ట్ర కార్యదర్శి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ

జగ్గంపేట అక్టోబర్ 1 (కదిలించేవార్త):

స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోలను హైకోర్టు ఈరోజు కొట్టివేయడం బాధాకరమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురామ్ అన్నారు.గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో 34 శాతం బీసీ రిజర్వేషన్లపై న్యాయపరమైన అభ్యంతరాలు వచ్చిన విషయం తెలిసి కూడా, వాటిని అధిగమించేలా బలమైన చట్టపరమైన, గణాంక ఆధారాలను సిద్ధం చేయకుండా మళ్లీ అదే విధంగా జీవోలు తీసుకురావడం వెనుక ఉద్దేశం ఏమిటని ఆయన ప్రశ్నించారు.గతంలో బీసీల 34 శాతం రిజర్వేషన్లకు న్యాయపరమైన అడ్డంకులు సృష్టించిన మీరు, ఇప్పుడు అదే అంశాన్ని మళ్లీ తెరపైకి తీసుకువచ్చి బీసీలను మభ్యపెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారా?" అని రఘురామ్ ప్రశ్నించారు.వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జి ఓ 176 తీసుకొచ్చిందని,ఆ నిర్ణయం న్యాయవరమైన సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ బీసీల రాజకీయ ప్రాతినిధ్యానికి జగన్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు.బీసీలకు రిజర్వేషన్లు ఇస్తున్నామని జీవోలు ఇవ్వడం మాత్రమే కాదు అవి కోర్టులో నిలబడేలా చేయడమే నిజమైన చిత్తశుద్ధి.బీసీలను ఎన్నికల సమయంలో రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం కాదు వారికి శాశ్వతమైన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి."అని రఘురామ్ అన్నారు.బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కల్పించే విషయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.బీసీలను 'బ్యాక్‌వర్డ్ క్లాసెస్'గా మాత్రమే చూడకుండా, సమాజానికి వెన్నెముకైన 'బ్యాక్‌బోన్ క్లాసెస్'గా గుర్తించి, వారి సంక్షేమం, అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యానికి ప్రాధాన్యత ఇచ్చిన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి."అని రఘురామ్ పేర్కొన్నారు.బీసీలు ఓటు బ్యాంకు కాదు పాలనలో భాగస్వాములు మాటలు కాదు చట్టబద్ధమైన హక్కులు కావాలి.తాత్కాలిక హామీలు కాదు శాశ్వతమైన రాజకీయ ప్రాతినిధ్యం కావాలని రాష్ట్ర కార్యదర్శి ప్రత్తిపాడు నియోజకవర్గ పరిశీలకులు,కాకినాడ జిల్లా బూత్ కమిటీ అధ్యక్షుడు ఒమ్మి రఘురామ్ డిమాండ్ చేశారు.



పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వృద్ధుల దినోత్సవం

జగ్గంపేట,అక్టోబర్ 1 (కదిలించే వార్త):

జగ్గంపేటలో వృద్ధుల దినోత్సవాన్ని పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.జగ్గంపేట గోకవరం రోడ్డులోని పెన్షనర్ల భవనంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు తోలేటి సూర్యనారాయణ అధ్యక్షతన సీనియర్ సిటిజన్స్ డే కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వృద్ధులను గౌరవించాలని వారి అనుభవాలు భావితరాలకు ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు తెలిపారు.వృద్ధులను ప్రేమగా, ఆప్యాయంగా చూసుకోవాలని సూచించారు.ప్రతి ఏడాది వృద్ధుల దినోత్సవం సందర్భంగా పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా సుమారు 50 మంది పేదలకు దుప్పట్లు, భోజనం ప్యాకెట్లు, బిస్కెట్ ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లను అందజేశారు.అనంతరం జగ్గంపేటలోని భవిత ప్రత్యేక అవసరాల పాఠశాలలో 25 మంది విద్యార్థులకు... సర్టిఫికెట్ల భద్రత కోసం ఒక్కొక్కటి 250 రూపాయల విలువైన డీలక్స్ ఫైళ్లను అందించారు.ఈ సందర్భంగా పాఠశాల ఐఈడీ టీచర్ అప్పాన పెద్దకాపు పెన్షనర్ల సంఘానికి ధన్యవాదాలు తెలిపారు. పాఠశాలకు కుర్చీలు, ఫ్యాన్లు తదితర మౌలిక సదుపాయాలు అవసరమని





దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి మంచాల మల్లేశ్వరరావుతో పాటు పలువురు సీనియర్ పెన్షనర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మంచాల మల్లేశ్వరరావు , గౌరవ అధ్యక్షుడు చంద్రమౌళి వెంకటేశ్వర , సీనియర్ పెన్షనర్స్ పడాల వీర వెంకట సత్యనారాయణ , మామిడి చంద్రరావు , హెచ్ వి ఆర్ జోషి , యం. రామలింగేశ్వరరావు , గోన చక్ర రావు , సిహెచ్. సూర్యప్రకాశరావు , ఎం వెంకటేశ్వరరావు. సిహెచ్. సత్యనారాయణ , సలాది వెంకటేశ్వరరావు , పాప రాజు, ఎన్ .వి. సత్యనారాయణమూర్తి , సోమరాజు , సువార్త పాల్ వరహాల దంపతులు తదితర పెన్షనర్లు పాల్గొన్నారు.

తాళ్లూరులో పేదల సేవలో 2.0 గ్రామసభ







-ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

గండేపల్లి అక్టోబర్ 1 (కదిలించే వార్త) :

గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పేదల సేవలో 2.0 కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట ఎమ్మెల్యే , తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడు , తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యుడు జ్యోతుల నెహ్రూ హాజరయ్యారు.కార్యక్రమం ప్రారంభానికి ముందు జ్యోతుల నెహ్రూ తాళ్లూరు గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు లబ్ధిదారులకు స్వయంగా అందజేసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూపేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో సంక్షేమ పాలనకు పెద్దపీట వేస్తున్నాం.గత ప్రభుత్వం మూడు వేల రూపాయలు కూడా సరిగా ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక వృద్ధులకు మూడు వేల నుండి నాలుగు వేలకు, విభిన్న ప్రతిభావంతులకు మూడు వేల నుండి ఆరు వేలకు, మంచానికే పరిమితమైన వారికి పది వేల నుండి పదిహేను వేలకు పెంచి పేదలకు నిజమైన భరోసా ఇచ్చింది. జగ్గంపేట నియోజకవర్గంలో 42 వేల పై గా ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ అందజేస్తున్నామని మళ్లీ కొత్త పెన్షన్లు కూడా చాలామంది అప్లికేషన్ పెట్టుకున్నారని ఒక తాళ్లూరు గ్రామంలోనే 620 మందికి 25,91000 రూపాయల ఆర్థిక సహాయం ప్రతి నెల అందుతుందని అన్నారు.పేదల సేవలో 2.0 గ్రామసభ అనేది ఒక కార్యక్రమం కాదు, ప్రజలతో ప్రత్యక్ష అనుసంధానం. అక్టోబర్ ఒకటి 2026 నుండి డిసెంబర్ 31 2027 వరకు 15 నెలల పాటు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో, ప్రతి సచివాలయ క్లస్టర్ లో ఈ కార్యక్రమం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో నాలుగు ప్రధాన అంశాలు ఉంటాయి. సంక్షేమ పథకాలపై అవగాహన, అర్హుల గుర్తింపు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా 15 రోజుల్లో సమస్యల పరిష్కారం, పి నాలుగు మార్గదర్శి అనుసంధానం ద్వారా బంగారు కుటుంబాలకు అండ.అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు.ముఖ్యంగా డ్వాక్రా మహిళలు, స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శించేందుకు ప్రత్యేకంగా స్టాళ్లు ఏర్పాటు చేశారు. వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించి బ్యాంకు రుణాలు అందించేలా చర్యలు తీసుకుంటామని శాసనసభ్యులు హామీ ఇచ్చారు.అదే విధంగా వచ్చిన ప్రజలకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్తపోటు, చక్కెర వ్యాధి పరీక్షలతో పాటు ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.జగ్గంపేట నియోజకవర్గంలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి, సంక్షేమంతో ఆదర్శంగా తీర్చిదిద్దుతాం అని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, రాష్ట్ర డైరెక్టర్లు పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, ఎస్ వి ఎస్ అప్పలరాజు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కందుల చిట్టిబాబు, క్లస్టర్ ఇంచార్జి జొన్తి వసంత్, అన్నవరం బోర్డు సభ్యులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, గ్రామ నాయకులు పి వెంకటేశ్వరరావు, పాలచర్ల సత్యనారాయణ, ఎస్ వీరబాబు, కోండ్రు అప్పలరాజు, సొసైటీ డైరెక్టర్ వీరబాబు, అమ్మన్న చౌదరి, వాసు, విద్యా కమిటీ చైర్మన్ జే సత్తిబాబు, ఎమ్మార్పో పద్మజ , ఎంపీడీవో హరికృష్ణ సత్య రెడ్డి , స్వర్ణాంధ్ర విజన్ 2047 సిబ్బంది గ్రామ సచివాలయ సిబ్బంది, అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చేనేతలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్న మంత్రి సత్యకుమార్ యాదవ్!....

ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబర్ 01 :

మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో ధర్మవరం చేనేతకు మహర్దశ!... 2024లో ఇచ్చిన హామీ... నేడు సాకారం దిశగా చారిత్రాత్మక అడుగులు!....చేనేత కార్మికుల చిరకాల కలకు సాకారం దిశగా అడుగు!... 2024లో ఇచ్చిన హామీ, నిరంతర కృషి, ప్రత్యేక చొరవ, అక్టోబర్ 5న మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌కు భూమి పూజ!... ధర్మవరం చేనేత కార్మికుల చిరకాల కల అయిన మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌కు అక్టోబర్ 5న మార్కెట్ యార్డ్ నందు భూమి పూజ!... భూమి పూజ కార్యక్రమానికి హాజరుకానున్న...." కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్!... ఇది కేవలం భూమి పూజ కాదు!... చేనేత కార్మికులకు



ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్న సంకల్పానికి ప్రతీక!..



సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్సీ

ప్రొద్దుటూరు కందించే వార్త అక్టోబర్ 1



జలజీవన్ మిషన్ ప్రాజెక్టుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 5వ తేదీన ప్రొద్దుటూరు పర్యటనకు రానున్నారు.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్,ఎమ్మెల్సీ మంతెన వెంకట సత్యనారాయణ రాజుతో కలిసి కడప జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని అధికారులకు,పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. హెలిప్యాడ్ ప్రదేశం,సభా ప్రాంగణం, వాహనాల పార్కింగ్ ప్రాంతం, భద్రతా ఏర్పాట్లతో పాటు ప్రజలు,కార్యకర్తలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.?జలజీవన్ మిషన్ ద్వారా నియోజకవర్గ ప్రజల తాగునీటి సమస్య పరిష్కారానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుడుతున్నారని,ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజలు,కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,కూటమి ముఖ్య నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

రక్తదానం.. ప్రాణదానం

-ఎమ్మెల్యే ఎన్ఎం శ్రీనివాస్ రెడ్డి, గుమ్మల మమత, రెడ్ క్రాస్ చైర్మన్ కేస్ రవికుమార్

కడప/మహబూబ్‌నగర్ అక్టోబర్ 1 కదిలించే వార్త



రక్తదానం కేవలం దానం కాదని, ఆపదలో ఉన్నవారికి ప్రాణం పోసే మహోన్నత సేవ అని ఎమ్మెల్యే ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డి, మేయర్ తుమ్మల మమత, రెడ్‌క్రాస్ చైర్మన్ కేఎస్ రవికుమార్ అన్నారు. గురువారం బ్లడ్ డొనేషన్ డే సందర్భంగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్‌లో రక్తదాన కార్యక్రమం నిర్వహించగా పలువురు దాతలు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సంస్థ తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం వైస్ చైర్మన్ వసుంధర చక్రవర్తి మాట్లాడుతూ రక్తదానంతో పాటు పేద విద్యార్థులకు విద్యా సహాయం, బాలల హక్కుల పరిరక్షణ వంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా విభాగం సెక్రటరీ దివ్యజ్యోతి, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ సెల్ చైర్మన్ అజయ్ కుమార్, రమాదేవి, రెడ్‌క్రాస్ సభ్యులు, ఎస్‌జేడబ్ల్యూహెచ్ఆర్‌సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఫాతిమా ఇన్‌స్టిట్యూట్‌లో ట్రూనాట్ పరికరం ఆవిష్కరణ

కడప అక్టోబర్ 1 కదిలించే వార్త



ఫాతిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో క్షయవ్యాధి (టీబీ) నిర్ధారణకు ఉపయోగించే ట్రూనాట్ వైద్య పరికరాన్ని అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు ఆవిష్కరించారు. ఊపిరితిత్తుల విభాగంలో ఏర్పాటు చేసిన ఈ పరికరం ద్వారా టీబీని త్వరగా గుర్తించే అవకాశం ఉందని తెలిపారు. ఈ పరికరం పేద రోగులకు, టీబీతో బాధపడుతున్న వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు. టీబీ నిర్ధారణ అయిన రోగులకు ఉచితంగా మందులు అందించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా సంస్థ సెక్రటరీ, కరస్పాండెంట్ జనాబ్ ఎ.క్యూ. జాఫర్ మాట్లాడుతూ తమ వైద్య కళాశాలలో ట్రూనాట్ పరికరాన్ని ఏర్పాటు చేసిన డాక్టర్ రవిబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సల్మాన్ ముర్తుజా, కళాశాల ప్రిన్సిపాల్, మెడికల్ సూపరింటెండెంట్, వైద్యులు, ఏఓ, సిబ్బంది పాల్గొన్నారు.

మంగళగిరి 12వ వార్డులో పెన్షన్ల పంపిణీ

-లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసిన కడప మాజీ డిప్యూటీ మేయర్ ఆరీపుల్లా బుచ్చర్

కడప/మంగళగిరి, అక్టోబర్ 1 కదిలించే వార్త



మంగళగిరి 12వ వార్డు కోనేరు వీధిలో గురువారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇబ్రహీంతో కలిసి కడప మాజీ డిప్యూటీ మేయర్ బి. ఆరీపుల్లా బుచ్చర్ హాజరై లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. పెన్షన్‌దారుల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు.ఈ కార్యక్రమంలో బీఎల్ఓ దివ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

బచ్చుంపల్లిలో 'ఇంటింటా స్వదేశీ' కార్యక్రమం

-64వ డివిజన్ ఇంచార్జి చాగలమర్రి ఓబులేసు

కడప అక్టోబర్ 1 కదిలించే వార్త



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు, బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కడప నగరంలోని 64వ డివిజన్ పరిధిలోని బచ్చుంపల్లి గ్రామంలో 'ఇంటింటా స్వదేశీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. జేవైఎం సీనియర్ నాయకులు, 64వ డివిజన్ ఇన్‌చార్జి చాగలమర్రి ఓబులేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి స్వదేశీ వస్తువుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి కరపత్రాలు, స్టిక్కర్లను అందజేసి, స్వదేశీ ఉత్పత్తులను వినియోగించడం ద్వారా దేశీయ ఉత్పత్తులకు ప్రోత్సాహం లభించడంతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రజలు స్వదేశీ వస్తువులను వినియోగించి దేశీయ ఉత్పత్తిదారులను ప్రోత్సహించాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చిన్నవుర్రెడ్డి, ఓబీసీ జిల్లా నాయకులు మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ బోర్డులో పింఛన్ల పంపిణీ

-20వ డివిజన్ ఇన్చార్జి ఆంధ్రప్రదేశ్ లేబర్ బోర్డు డైరెక్టర్ లోమడ చంద్రమోహన్ రెడ్డి

కడప, అక్టోబర్ 1 కదిలించే వార్త



కడప నగరంలోని హౌసింగ్ బోర్డు ప్రాంతంలో గురువారం ఉదయం 7 గంటలకు పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. జోనల్ కో-ఆర్డినేటర్ రెడ్డప్పగారి శ్రీనివాస్ రెడ్డి సూచనల మేరకు, కడప నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డి ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. 20వ డివిజన్ ఇన్‌చార్జి, ఆంధ్రప్రదేశ్ లేబర్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ లోమడ చంద్ర మోహన్ రెడ్డి, టీడీపీ బూత్ ఇన్‌చార్జి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అర్హులైన పింఛన్‌దారులకు పింఛన్ మొత్తాన్ని అందజేశారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నేడు అన్ని గ్రామాల్లో ప్రత్యేక సభలు: ఎంపీడీఓ రామచంద్రారెడ్డి

బ్రహ్మం గారి మఠం కదిలించే

వార్త అక్టోబర్ 1

అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో వికసిత్ గ్రామ్‌జి (వైబ్రెంట్ భారత్ – గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక)పై ప్రత్యేక గ్రామసభలు నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ స్థాయి అధికారులు మరియు ప్రజలు ఈ గ్రామసభల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, పంచాయతీల పురోగతి మరియు వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ఈ ప్రత్యేక సభలలో చర్చించనున్నట్లు వెల్లడించారు.

పేదలకు ఆర్థిక భరోసా ఎన్టీఆర్ పింఛన్లు

-ఇర్రిపాకలో పంపిణీ చేసిన జ్యోతుల నవీన్





జగ్గంపేట అక్టోబర్1 (కదిలించే వార్త) :

జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో గురువారం ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు , జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, అనారోగ్య బాధితులకు ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు ఆర్థిక భరోసాగా ఉపయోగపడుతున్నాయి.ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగుతోంది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పింఛన్లను భారీగా పెంచింది. వృద్ధులకు 3000 నుండి 4000 రూపాయలకు, వికలాంగులకు 3000 నుండి 6000 రూపాయలకు, మంచానికే పరిమితమైన వారికి 10,000 నుండి 15,000 రూపాయలకు పెంచి పేదలకు అండగా నిలిచింది.1వ తేదీ ఉదయాన్నే ఇంటి వద్దకే గౌరవంగా పెన్షన్ అందిస్తుండటం ప్రజా ప్రభుత్వానికి నిదర్శనం.ఈ కార్యక్రమంలో బస్వా చిన్న బాబు, జ్యోతుల నాగబాబు, జ్యోతుల సత్యమూర్తి, కేసినిడి అప్పారావు, కోనేటి వెంకటేశ్వరరావు సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమంతో పాటు స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

-ప్రజల సమస్యలను మంత్రి సత్యకుమార్ గారి దృష్టికి తీసుకెళ్ల పరిష్కరిస్తాం

-ప్రజల సంక్షేమమే లక్ష్యం.. సమస్యల పరిష్కారమే ధ్యేయం

-ప్రజలకు అందుబాటులో ఉంటూ.. సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నాం

-పింఛన్ల పంపిణీలో ప్రజల సమస్యలను తెలుసుకున్న హరీష్ బాబు





ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబరు 01:--

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం ధర్మవరం పట్టణంలోని 28వ వార్డు పై కాలనీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు కూటమి నాయకులతో కలిసి పాల్గొని లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి స్వయంగా పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, డయాలసిస్ బాధితులు తదితర లబ్ధిదారులను హరీష్ బాబు ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాల ద్వారా అందుతున్న ప్రయోజనాలపై లబ్ధిదారుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రభుత్వం తమకు అందిస్తున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉందని పలువురు లబ్ధిదారులు హరీష్ బాబుకు తెలిపారు. పింఛన్ల పంపిణీ అనంతరం హరీష్ బాబు 28వ వార్డులో పర్యటిస్తూ స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వార్డు సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు సైడ్ కాలువల నిర్మాణం, సీసీ రోడ్ల ఏర్పాటు, వీధి దీపాల సమస్యలతో పాటు ఇతర మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను హరీష్ బాబు దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అక్కడికక్కడే తెలుసుకుని, వాటి వివరాలను సంబంధిత నాయకులు, అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడంతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే తమ లక్ష్యమన్నారు. 28వ వార్డు ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సైడ్ కాలువలు, నీసీ రోడ్లు, వీధి దీపాలు తదితర సమస్యలను మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం ఒకవైపు, నియోజకవర్గంలో అవసరమైన మౌలిక వసతుల కల్పన మరోవైపు కొనసాగుతున్నాయని, ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేస్తే వాటిని మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హరీష్ బాబు తెలిపారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ, అందుబాటులో ఉంటూ పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డు ఇంచార్జ్ పూలకుంట్ల మహేష్, రమేష్, నరసింహ యాదవ్, శ్రీరాములు, నాగమనీ, శ్రీదేవి, రుక్సానా తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహణ





అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 01 :

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ, ఈ సంవత్సరపు థీమ్ "గౌరవప్రదమైన వృద్ధాప్యం – వృద్ధుల సంరక్షణ మరియు సహాయ వ్యవస్థలను బలోపేతం చేద్దాం" అని, అక్టోబర్ నెల మొత్తం జిల్లాలోని అన్నిఆాజ, జనజ లలో వృద్ధులకు ప్రత్యేక వైద్య శిబిరాలు, చీజణ స్క్రీనింగ్ నిర్వహిస్తామని తెలిపారు. వృద్ధులందరూ ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం అసంక్రమిత వ్యాధుల నోడల్ ఆఫీసర్ డాక్టర్ విష్ణుమూర్తి మాట్లాడుతూ, వృద్ధులలో BP, Sugar, గుండె జబ్బులను ముందస్తుగా గుర్తించి చికిత్స అందించడం వలన ఆరోగ్యకరమైన వృద్ధాప్యం సాధ్యమవుతుందని, మానసిక సమస్యలకు ఎవశ్రీవ–హీూహీూ 14416 కి కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి, ప్రోగ్రాం ఆఫీసర్స్ విజయలక్ష్మి, డాక్టర్ ప్రసన్న భారతి, సూపర్ టెంట్ ూూ మనోజ్ కుమార్ చీనవీ కిషోర్, ఫణి,చీజణ ఫ్లోరోసిస్ అంజనేయులు, జిల్లా పొగాకు నియంత్రణ సామాజిక కార్యకర్త శ్రీరాములు,ప్రేమ్ మౌనిక, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పి సి పి ఎన్ డి టి పై జాతీయ వర్క్ షాప్...

అనంతపురం, వైద్యం,

కదిలించే వార్త, అక్టోబర్ 01 :

అక్టోబర్ ఒకటో తారీఖున ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం , ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గర్భస్థ శిశు లింగ నిషేధ చట్టం అమలు బలోపేతం దిశగా జరిగిన వర్క్ షాప్ కు ఆంధ్రప్రదేశ్ నుండి డా . ఖఎచీూ.అనిల్ కుమార్ ,రాష్ట్ర అదనపు సంచాలకులు హాజరు కావడం జరిగింది.ఈ చట్టం అమలు బలోపేతానికి కేంద్ర ఉన్నత స్థాయి కమిటీ సూచించిన సిఫారసుల అమలు పై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం తరపున అభిప్రాయాలను ఆయన తెలుపడం జరిగింది. డా.అనిల్ కుమార్ తో పాటు అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మాస్ మీడియా అధికారి శ్రీ నాగరాజు మరియు ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మాస్ మీడియా అధికారి శ్రీ శ్రీనివాస్ రావు పాల్గొన్నారు

సంక్షేమానికి చిరునామా కూటమి ప్రభుత్వం

-సింగరంపాలెంలో పింఛన్లు పంపిణీ చేసిన పోతుల మోహన్ రావు

గండేపల్లి అక్టోబర్ 1 (కదిలించే వార్త) :

జగ్గంపేట మండలం సింగరంపాలెం గ్రామంలో నవంబర్ 1న ఎన్టీఆర్ సామాజిక భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షుడు పోతుల మోహన్ రావు లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందజేసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసు కున్నారు.అనంతరం రెండు సంవత్సరాల కూటమి పరిపాలన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నియోజకవర్గానికి 589 కోట్ల రూపాయలతో ప్రత్యేక సంచికలను ప్రజలకు అందజేసి కూటమి ప్రభుత్వానికి అండగా నిలబడాలని కోరారు.ఈ సందర్భంగా పోతుల మోహన్ రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అంటేనే సంక్షేమం, అభివృద్ధికి నిదర్శనం. పేదల కష్టాలు తెలిసిన ప్రభుత్వం ఇది.ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టితో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రంలో సంక్షేమ పథకాలు వరుగులు పెడుతున్నాయి.జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ నాయకత్వంలో నియోజకవర్గంలో ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయి.గత ప్రభుత్వం 3000 రూపాయలు కూడా సరిగా ఇవ్వలేకపోతే, కూటమి ప్రభుత్వం వచ్చాక వృద్ధులకు 3000 నుండి 4000, వికలాంగులకు 3000 నుండి 6000, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి 10000 నుండి 15000 రూపాయలకు పెంచి చరిత్ర సృష్టించింది. 1వ తేదీ తెల్లవారుజామునే వాలంటీర్ వ్యవస్థ లేకుండా నేరుగా ఇంటికి వచ్చి గౌరవంగా పింఛన్ ఇవ్వడం, వారి బాగోగులు తెలుసుకోవడం కూటమి ప్రభుత్వానికే సాధ్యం.పెన్షన్లే కాదు, రోడ్లు, తాగునీరు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో గండేపల్లి మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతాం.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు





గొట్లూరులో ఘనంగా పేదల సేవలో 2.0 కార్యక్రమం

-10 పంచాయతీల ప్రజల భాగస్వామ్యంతో గొట్లూరులో పేదల సేవలో 2.0

-ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు.. సమస్యల పరిష్కారానికి పేదల సేవలో 2.0..

-ప్రజల సమస్యలు తెలుసుకుని.. ప్రభుత్వ సేవలు అందించడమే పేదల సేవలో 2.0 లక్ష్యం...

-సంక్షేమం.. సేవలు.. అభివృద్ధిపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ఉద్దేశం...

-ప్రజా సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి...

-4తో సమగ్ర అభివృద్ధి, సమాన అవకాశాలకు వేదిక...

-హరీష్ బాబు

ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబరు 01:--

గ్రామస్థాయిలో ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న సేవలు, నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడంతో పాటు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు పేదల సేవలో 2.0 కార్యక్రమం దోహదపడుతుందని మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ధర్మవరం ఆర్డీఓ రాంభూపాల్ రెడ్డితో కలిసి ధర్మవరం మండలం గొట్లూరు గ్రామంలో గురువారం నిర్వహించిన పేదల సేవలో 2.0 కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గొట్లూరు పరిధిలోని 10 గ్రామ పంచాయతీలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించి, వాటిని సంబంధిత శాఖల ద్వారా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. అదే విధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల అర్హతలు, ప్రయోజనాలు, అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవలపై ప్రజలకు అధికారులు అవగాహన కల్పించారు. పేదల సేవలో 2.0 లో భాగంగా ప్రత్యేక లబ్ధిదారులపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించారు. వృద్ధాప్య పెన్షన్‌దారులు, ఒంటరి మహిళల పెన్షన్‌దారులు, దివ్యాంగులు, వితంతువులు, ఆటో డ్రైవర్లు, తల్లికి వందనం లబ్ధిదారులు, పీ4 కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సేవలపై వివరాలను తెలియజేశారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల సమాచారం, ప్రయోజనాలు, ప్రభుత్వ సేవలు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని హరీష్ బాబు సూచించారు. ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని కార్యక్రమంలో వైద్య శిబిరాన్ని కూడా నిర్వహించారు. వైద్య సిబ్బంది ప్రజలకు సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు బీపీ తదితర పరీక్షలు నిర్వహించారు. దగ్గు, జ్వరం వంటి అనారోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్య పరీక్షలు చేసి, అవసరమైన మందులను ఉచితంగా అందించారు. అలాగే అంగన్‌వాడీ సేవల్లో భాగంగా పోషకాహార కార్యక్రమాలు నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు పోషణ కిట్లను అందించడంతో పాటు చిన్నారులకు బాలామృతం వంటి పోషకాహారాన్ని అందించారు. తల్లి, శిశు ఆరోగ్యం, పోషకాహారం ప్రాధాన్యతపై అంగన్‌వాడీ సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ... మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆదేశాల మేరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారం, ప్రయోజనాలు అందేలా అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా సమగ్ర అభివృద్ధి, సమాన అవకాశాలు, స్థిరమైన పురోగతికి ప్రజల భాగస్వామ్యాన్ని పెంచే ప్రయత్నం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, ఆరోగ్య పోషకాహార సేవలను సద్వినియోగం చేసుకోవాలని హరీష్ బాబు సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీఓ రాంభూపాల్ రెడ్డి, డీడీఓ శ్రీనివాసులు, ఎంపీడీఓ వెంకటేష్, బిజెపి రూరల్ మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర, ఏపీఎం, ఎంఈఓ, ఏపీఓ, జీఎంఎస్, సీవీఏపీయూ యూనిట్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, స్వర్ణ గ్రామ సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. 10 పంచాయతీలకు చెందిన ప్రజలు, లబ్ధిదారులు విశేషంగా పాల్గొన్నారు.





చేనేత కార్మికుల చిరకాల కల సాకారం దిశగా అడుగులు.

-మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ భూమి పూజకు ఏర్పాట్లు ముమ్మరం

-భూమి పూజ కార్యక్రమానికి హాజరుకానున్న....

-కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్!...

-మంత్రి సత్యకుమార్ చొరవతో చేనేత రంగానికి చారిత్రాత్మక ఘట్టం.. మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్...

-భూమి పూజ స్థలంతో పాటు కేంద్ర, రాష్ట్ర మంత్రుల పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్ పరిశీలించిన హరీష్ బాబు

ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబరు 01:--

ధర్మవరం చేనేత రంగ అభివృద్ధికి అత్యంత కీలకమైన మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ భూమి పూజ కార్యక్రమానికి ఏర్పాట్లు ముమ్మరమయ్యాయి. అక్టోబర్ 5వ తేదీ సోమవారం ధర్మవరం మార్కెట్ యార్డులో నిర్వహించనున్న భూమి పూజ కార్యక్రమానికి కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్, రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత హాజరుకానున్న నేపథ్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు గురువారం ధర్మవరం మార్కెట్ యార్డును పరిశీలించారు. మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ భూమి పూజ కార్యక్రమం నిర్వహించేందుకు అనువైన స్థలాన్ని, ధర్మవరం ఆర్డీవో రాంభూపాల్ రెడ్డి, ఎమ్మార్వో దేవరాజ్, మున్సిపల్ ఈ.ఈ సాయి కృష్ణ, టూ టౌన్ ఇన్స్పెక్టర్ జయ నాయక్, హ్యాండ్లూమ్ ఏడి అప్పాజీతో పాటు బీజేపీ నాయకులతో కలిసి పరిశీలించడంతో పాటు, కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, వేదిక, ప్రముఖుల రాకపోకలు, పార్కింగ్, భద్రత తదితర అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర మంత్రులు ధర్మవరం వర్యటనకు రానున్న నేపథ్యంలో పోతుకుంట వద్ద ఉన్న హెలిప్యాడ్‌ను కూడా హరీష్ బాబు పరిశీలించి పర్యవేక్షించారు. హెలిప్యాడ్ వద్ద భద్రతా ఏర్పాట్లు, వాహనాల రాకపోకలు, ప్రముఖుల రాకపోకలకు అవసరమైన సౌకర్యాలు, ఇతర మౌలిక ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. కార్యక్రమాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు శాఖల మధ్య సమన్వయంతో ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ధర్మవరం చేనేత కార్మికుల చిరకాల కలగా ఉన్న మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ భూమి పూజ కార్యక్రమం చేనేత రంగ అభివృద్ధిలో కీలక ఘట్టంగా నిలవనుంది. చేనేత కార్మికుల సంక్షేమం, ధర్మవరం చేనేతకు ప్రత్యేక గుర్తింపు, రంగం అభివృద్ధి అవసరమైన మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా ఈ క్లస్టర్ ఏర్పాటుకు మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు ప్రత్యేక చొరవతో నిరంతర కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 5న జరగనున్న భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పరిశీలిస్తూ, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ హరీష్ బాబు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో రాంభూపాల్ రెడ్డి, ఎమ్మార్వో దేవరాజ్, మున్సిపల్ ఈ.ఈ సాయి కృష్ణ, టూ టౌన్ ఇన్స్పెక్టర్ జయ నాయక్, హ్యాండ్లూమ్ ఏడి అప్పాజీ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు, బిజెపి పట్టణ అధ్యక్షులు చంద్ర ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు పోతుకుంట రాజు, ప్రకాష్ గౌడ్, శ్యామ్ రావు, సోమ్లా నాయక్, ముత్యాల గౌడ్, కృష్ణాపురం జమీర్ కుంచపు రవి, తదితర నాయకులు పాల్గొన్నారు.





పిడుగుపాటుకు 21 మేకలు, గొర్రెలు మృతి.. బాధిత కుటుంబానికి అండగా మంత్రి సత్యకుమార్ యాదవ్

-బాధితుడితో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి సత్యకుమార్.. అండగా ఉంటామని భరోసా

-పంచనామా నివేదిక త్వరితగతిన పూర్తి చేసి అందించాలని..

ధర్మవరం పశువైద్యాధికారికి హరీష్ బాబు సూచన

ధర్మవరం రూరల్, కదిలించే వార్త, అక్టోబరు 01:--

ధర్మవరం నియోజకవర్గంలోని ములకాపురం గ్రామ సమీపంలో పిడుగుపాటుకు గురై 21 మేకలు, గొర్రెలు మృతి చెందిన ఘటనపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ స్పందించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, జరిగిన నష్టాన్ని స్వయంగా పరిశీలించి వివరాలు తెలుసుకోవాలని తన నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబును సంఘటనా స్థలానికి వెళ్లాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు హరీష్ బాబు గురువారం ములకాపురం గ్రామ సమీపంలోని సంఘటనా స్థలానికి చేరుకుని పిడుగుపాటుతో మృతి చెందిన మేకలు, గొర్రెలను పరిశీలించారు. కురబ సామాజిక వర్గానికి చెందిన బాధితుడు బిల్లే విజయ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనలో సుమారు రూ.2.50 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధితుడు హరీష్ బాబుకు వివరించారు. అనంతరం హరీష్ బాబు మంత్రి సత్యకుమార్ యాదవ్ కి ఘటన వివరాలను ఫోన్ ద్వారా తెలియజేసి, బాధితుడు బిల్లే విజయ్‌తో మంత్రి ని ఫోన్‌లో మాట్లాడించారు. ఈ సందర్భంగా పిడుగుపాటుతో మేకలు, గొర్రెలు మృతి చెందిన ఘటనపై మంత్రి సత్యకుమార్ యాదవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, తామంతా వారికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై ఇప్పటికే జిల్లా కలెక్టర్, ఆర్డీవోతో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడినట్లు తెలిపారు. పంచనామా ప్రక్రియ పూర్తయిన అనంతరం ప్రభుత్వ నిబంధనల ప్రకారం బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున సాధ్యమైనంత మేర అండగా నిలిచి, నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. సంఘటనా స్థలంలో పంచనామా ప్రక్రియ నిర్వహిస్తున్నారు. ధర్మవరం మండల పశు వైద్యాధికారి డాక్టర్ కే. శేఖర్ ఆధ్వర్యంలో మృతి చెందిన మేకలు, గొర్రెలకు సంబంధించిన వివరాలను నమోదు చేస్తూ పంచనామా నిర్వహిస్తున్నారు. పంచనామా ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి పంచనామా నివేదికను అందించాలని హరీష్ బాబు డాక్టర్ కే. శేఖర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రూరల్ మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర, బీజేపీ నాయకులు శంకర్ రెడ్డి, చింతలవల్లి రమేష్, నారా కొండయ్య చౌదరి, తెలుగు యువత ధర్మవరం రూరల్ అధ్యక్షుడు చిట్ర అశోక్, తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు






పల్లె పండుగ 3.0తో పల్లెల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం

-ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు నాయకత్వంలో అభివృద్ధికి పెద్దపీట

-పత్తికొండ పరిశీలకుడు వడ్డే సిమెంట్ పోలన్న

పత్తికొండ, అక్టోబర్ 1 (తెలుగు పత్రిక న్యాయవాణి):

పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా పత్తికొండ నియోజకవర్గంలోని గ్రామాల్లో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పనులను ముందుకు తీసుకెళ్తున్నట్లు పత్తికొండ నియోజకవర్గ పరిశీలకుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వడ్డే సిమెంట్ పోలన్న తెలిపారు. ఈ సందర్భంగా వడ్డే సిమెంట్ పోలన్న మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందన్నారు. పల్లె పండుగ 3.0 ద్వారా గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీ, తాగునీరు తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు నాయకత్వంలో పత్తికొండ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించి దశలవారీగా చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పల్లెల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని వడ్డే సిమెంట్ పోలన్న తెలిపారు. పల్లె పండుగ 3.0 ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఎరువుల అవగాహనా కార్యక్రమం







అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, అక్టోబర్ 01 :

శ్రీ వై.వి.ఎన్. మూర్తి, ప్రాంతీయ అధికారి (సదరన్ రీజియన్), ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, చెన్నై వారి ఆధ్వర్యంలో "ఎరువుల అవగాహనా కార్యక్రమం" 01-10-2026న శ్రీ కృష్ణదేవరాయ కళాశాల వ్యవసాయ శాస్త్రాల (SKCAS), అనంతపురము, అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్‌లోని సెమినార్ హాల్‌లో బి.ఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్ తృతీయ మరియు చతుర్థ సంవత్సరం విద్యార్థుల కోసం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఎన్‌బీఈఎస్ గౌరవనీయ చైర్మన్ డా. పల్లె వెంకట కృష్ణ కిశోర్ ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు తమ సాన్నిధ్యాన్ని అందించారు. ఎన్‌బీఈఎస్ మేనేజ్‌మెంట్ ప్రతినిధి శ్రీ కె. శ్రీకాంత్ రెడ్డి గారు విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. సి. ముత్యాలప్ప, కళాశాల అధ్యాపక బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. డా. బి. రవీంద్రనాథ రెడ్డి అసోసియేట్ డీన్ శ్రీ కృష్ణదేవరాయ కళాశాల వ్యవసాయ శాస్త్రాల (SKCAS) అనంతపురము

పేదల సేవలో 2.0: సంక్షేమం - అభివృద్ధి లక్ష్యంగా సమర్థవంతమైన పాలన









-సమగ్ర అభివృద్ధికి ప్రజా భాగస్వామ్యమే ప్రాధాన్యం
-అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు
-పేదల ముఖాల్లో చిరునవ్వులు నింపడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం
-జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్,పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

నల్లమాడ, కదిలించే వార్త,అక్టోబర్,01:

నల్లమాడలో "పేదల సేవలో 2.0" (ప్రజల కోసం... ప్రజలతో... ప్రజల చేత...) కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. సమాజంలో వెనుకబడిన, పేద ప్రజల ఆర్థిక పురోగతి, సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్,పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె మరియు మాజీ మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ మరియు పలు సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం సమాజంలోని ప్రతి తరగతికి, పుట్టిన బిడ్డ నుంచి వృద్ధుల వరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలనేదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రాధాన్యతను వివరిస్తూ ప్రజల భాగస్వామ్యంపై పిలుపునిచ్చారు.సంజీవని పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు 'పేషెంట్ కేర్ యూనిట్' ద్వారా ఆపరేషన్ పూర్తయ్యే వరకు రోగులను ఫాలోఅప్ చేస్తున్నామని తెలిపారు. 104 వాహనాల ద్వారా ఇంటి వద్దకే వచ్చి రూ.5,000 నుండి రూ.6,000 విలువైన పరీక్షలను ఉచితంగా చేస్తున్నామని, ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా వీటికి అనుసంధానం కల్పిస్తున్నామని పేర్కొన్నారు.జిల్లాలో ప్రతి ఏటా సుమారు రూ.400 కోట్లు 'తల్లికి వందనం' ద్వారా ఖర్చు చేస్తున్నామని, ప్రతి తల్లీ తమ పిల్లలను తప్పకుండా చదివించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని కోరారు. జిల్లాలో నెలకు రూ.113 కోట్లు పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నామని తెలిపారు. అన్నదాత సుఖీభవ మరియు పిఎమ్ కిసాన్ ద్వారా జిల్లా రైతులకు రూ.513 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.ఉద్యానవన రైతులకు మేలు చేకూరేలా లక్ష కోట్ల అంచనాతో హార్టికల్చర్ హబ్ ప్రాజెక్ట్ ప్రారంభమవుతోందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాయలసీమతో పాటు మన శ్రీ సత్యసాయి జిల్లా మరింత అభివృద్ధి చెందాలని కాంక్షించారు.కియా పరిశ్రమ రాకతో ఏ విధంగా అనుబంధ పరిశ్రమలు వచ్చి ఉపాధి పెరిగిందో, అలాగే రూ.15,000 కోట్ల భారీ నిధులతో వస్తున్న భెల్ (డీఎజూ) - ఏడిఏ (ూాణూా) ప్రాజెక్ట్ వల్ల పుట్టపర్తి నియోజకవర్గంలో తలసరి ఆదాయం, గ్రామీణ ప్రగతి, ఉద్యోగావకాశాలు విపరీతంగా పెరుగుతాయని ధీమా వ్యక్తం చేశారు.ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి అని పేర్కొన్నారు. నిర్మించిన రహదారులు, డ్రైనేజీలు, మరుగుదొడ్లు వంటి ప్రభుత్వ ఆస్తులను తమ సొంత ఆస్తులుగా భావించి పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు.అర్హత ఉండి పింఛన్లు లేదా నేతన్న నేస్తం వంటి పథకాలు అందని వారికి దరఖాస్తులు స్వీకరించి పరిష్కరిస్తున్నామని స్పష్టం చేశారు. అలాగే సమాజంలోని ఉన్నత స్థాయి వ్యక్తులు పేద కుటుంబాలకు తోడ్పాటునందిస్తూ ఉద్యోగ, ఉపాధి మార్గాలు చూపేలా 'మార్గదర్శి'గా నిలవాలని కోరారు.

- పుట్టపర్తి ఎమ్మెల్యే మాట్లాడుతూ...

అప్పుల భారం తీవ్రంగా ఉన్నప్పటికీ, ప్రభుత్వం కేవలం ఓట్ల రాజకీయాల కోసం కాకుండా రాష్ట్ర భవిష్యత్తు, ప్రజల బాగు కోసమే అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని స్పష్టం చేశారు. మన రాష్ట్రంలో ఒక్కో కుటుంబానికి దాదాపు ?1.30 లక్షల నుండి ?1.50 లక్షల వరకు సంక్షేమ లబ్ధి అందుతోందని వివరించారు. జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు సకాలంలో స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. నల్లమాడ రైతులకు విత్తన ఉలవలు కావాలని కోరగానే, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి రికార్డు సమయంలో మంజూరు చేశారని గుర్తుచేశారు.రెవెన్యూ, హౌసింగ్ వంటి శాఖలకు సంబంధించి సాంకేతిక, నిబంధనల పరమైన కారణాల వల్ల పనుల్లో ఆలస్యం జరిగితే, అధికారులే నేరుగా ప్రజలకు వివరంగా స్పష్టత ఇవ్వాలని సూచించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, గ్రామాల అభివృద్ధికి, సంక్షేమానికి పాటుపడే నాయకులను ప్రజలు యోచించి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నల్లమడ మండలంలో 'మార్గదర్శి'గా సేవలు అందించిన పలువురిని సభా వేదికగా అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ,నల్లమాడ తహసీల్దార్ మనోజ్ కుమార్ రెడ్డి,ఎంపిడిఓ అంజనప్ప,మండల స్థాయి అధికారులు,ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ప్రతినిధులు, పెద్ద ఎత్తున డ్వాక్రా మహిళలు, ఆటో డ్రైవర్లు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఓ వైపు పింఛన్లు పంపిణీ.. ఇంకోవైపు అభివృద్ధి పనులకు భూమి పూజలు







-రూ.73 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి భూమి పూజ
-కార్యక్రమాల్లో పాల్గొన్న ఎర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 01 :

ఓ వైపు పింఛన్ల పంపిణీ ఇంకోవైపు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలతో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ బిజీ బిజీగా గడిపారు. గురువారం నగరంలోని పలు ప్రాంతాల్లో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవితో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పింఛన్లు పంపిణీ చేవట్టారు. నగరంలోని రెండవ రోడ్డు, మారుతి నగర్ లో ఇంటింటికీ వెళ్తూ పింఛన్లు అందజేస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రతి నెల ఒకటవతేదిన పింఛన్లు ఇస్తున్నారా.. ఇంటి వద్దకే వస్తున్నారా లేదంటే ఇబ్బంది కలుగుతోందా వంటి అంశాల గురించి ఆరా తీశారు. లబ్ధిదారులు ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలు చోట్ల రోడ్లు, డ్రైనేజీలకు భూమి పూజ చేశారు. మారుతి నగర్ 3వ క్రాస్ లో రూ.24.52 లక్షలతో సిసి, డ్రైన్ కు, విజేత మార్ట్ ప్రక్కన రూ.48.39 లక్షలతో సీసీ రోడ్డుకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంత ఆర్థికంగా కష్టాల్లో ఉన్న ప్రతి నెల ఒకట తేదిన పింఛన్లు అందజేస్తోందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్లను పెంచారన్నారు. మన పక్క రాష్ట్రాల్లో కనీసం మనం ఇస్తున్న దాంట్లో సగం కూడా ఇవ్వడం లేదన్నారు. ప్రతి ఏటా 40వేల కోట్లకు పైగా పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనన్నారు. తాజాగా మరో 3లక్షల పింఛన్లు కూడా మంజూరు చేసే ప్రక్రియ వేగంగా సాగుతోందన్నారు. ఓ వైపు సంక్షేమమే కాకుండా ఇంకో వైపు అభివృద్ధి కార్యక్రమాలు కూడా వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నెలలో మొదటి రోజే పింఛన్లు అందిస్తున్న దేశంలోనే ఏకైక ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వం అని అన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు వివిధ రకాల సామాజిక పింఛన్లను అందిస్తూ వారి జీవనానికి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. నిరుపేదలు ఎవరి మీదా ఆధారపడకుండా గౌరవంగా జీవించేందుకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా నిరంతరం కృషి చేస్తామన్నారు.

కూటమి ప్రభుత్వం వచ్చాకనే మారుమూల ప్రాంతానికి కూడా రోడ్లు

-20పల్ల రోడ్ల సమస్యలకు కూడా పరిష్కారం లభించింది..
ఎమ్మెల్యే దగ్గుపాటి
- పండుగ పేరుతో కనివిని ఎరుగని రీతిలో ఎన్ని గ్రామాలకు రోడ్లు వేస్తున్నాం : ఎంపీ అంబికా
ఏ.నారాయణపురం పంచాయితీలో పల్లె పండుగ 3.0..
పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 01 :

కూటమి ప్రభుత్వం వచ్చాక మారుమూల ప్రాంతంలో కూడా కొత్త రోడ్లు కనిపిస్తున్నాయని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా గురువారం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సీసీ రోడ్డుకు భూమి పూజ చేశారు. అనంతపురం పరిధిలోని ఏ.నారాయణపురం పంచాయితీ ఏఎన్ఆర్ నగర్ లో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు. రాయల్ నగర్ లో ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. - ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ రెండేళ్లలో 1300 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామాలకు మహర్దశ వచ్చిందని అన్నారు. గతంలో గుంతల రోడ్లతో ప్రజలు నరకయాతన అనుభవించారన్నారు. రైజింగ్ రాయలసీమ పేరుతో పెద్ద ఎత్తున పెట్టుబడులు తెస్తున్నారని.. మదనపల్లిలో 40 వేల కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ను ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. మరో 60 వేల కోట్ల రూపాయలు పిపిపి మోడల్ లో తీసుకొస్తున్నారన్నారు. హంద్రీనీవా కాలువను విస్తరించి అన్ని ప్రాంతాలకు నీరు అందిస్తున్నారన్నారు. 107 కోట్లతో అమృత్ స్కీం కింద ఇంటింటికి తాగునీరు అందించబోతున్నట్లు చెప్పారు. తాము చేస్తున్న అభివృద్ధి ప్రజలు పట్టం కడుతారని.. వచ్చే ఎన్నికల్లో 62 డివిజన్లు నాలుగు పంచాయతీల్లో విజయం సాధిస్తామన్నారు. - ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని, ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో రెండేళ్లలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని.. ఆయన చొరవతో పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తున్నారన్నారు. పల్లె పండుగ పేరుతో కనివిని ఎరుగని రీతిలో ఎన్ని గ్రామాలకు రోడ్లు వేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తున్నారని.. ప్రతి గ్రామానికి రోడ్లు, డ్రైనేజీలతో పాటు తాగునీరు కూడా అందిస్తున్నారన్నారు.

సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ముక్తి హోమం ముక్తి దీపం కార్యక్రమం



అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 01 :

గత కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా మహాలయపక్షాలను పురస్కరించుకొని సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గతించిన పెద్దవారిని లిపితృదేవతలను స్మరించుకుంటూ వారి కొరకు ముక్తి హోమం ముక్తి దీపం కార్యక్రమాన్ని ఈ అక్టోబర్ 4వ తేదీన సంగమేష్ నగర్ లోని శిరిడి సాయిబాబా దేవాలయంలోజరుగును. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబికా లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు ఈ సందర్భంగా అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గతించిన మన పూర్వీకులను స్మరించుకోవడం వారికి మనం ఇచ్చే నిజమైన గౌరవం అని వారి ఆశీస్సులను తప్పనిసరిగా తీసుకోవాలని అందుకొరకు మహాలయ పక్షంలో సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముక్తి హోమంలో పాల్గొనాలని ఆయన కోరారు. సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ్ సాయికుమార్ మాట్లాడుతూ మనకు శరీరం , గోత్రం, సంస్కృతి సంప్రదాయాలు, ఆస్తిపాస్తులు ఎన్నో మనకు ఇచ్చినటువంటి పూర్వీకులను స్మరించుకోవడం కొరకే ఈ మహాలయ పక్షాలు ఏర్పాటు చేశారని ఈనెల నాలుగో తేదీన సంగమేష్ నగర్ లోని శ్రీ షిరిడి సాయి దేవాలయం నందు నందు ఈ కార్యక్రమం జరుగును అని ఆసక్తిగలవారు డాక్టర్ విజయ సాయికుమార్ 8712345520 లో సంప్రదించవలెనని ఆయన కోరారు కార్యక్రమంలో కొత్తూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గోపా మచ్చా నర్సింహులు నాగభూషణం ప్రవీణ్ అమ్మ కృష్ణమూర్తి సాయి ట్రస్ట్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు

బత్తలపల్లిలో లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేసిన జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



బత్తలపల్లి, కదిలించే వార్త,అక్టోబర్,01:

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు సకాలంలో అందాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని, పింఛన్ల పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. పుట్టపర్తి మండలం, బత్తలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పింఛన్ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నేరుగా నగదును అందజేసి మాట్లాడారు.

-లబ్ధిదారులకు అందజేసిన పింఛను వివరాలు...

బోయ ఆకులప్ప: రూ. 4,000/- (వృద్ధాప్య పింఛను) నాగరాజు: రూ. 6,000/- (దివ్యాంగుల పింఛను) వెంకటేష: రూ. 6,000/- (దివ్యాంగుల పింఛను) ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... నేరుగా లబ్ధిదారుల ముంగిటకే పింఛన్ సొమ్మును అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అర్హులైన ఏ ఒక్కరికీ పింఛన్ అందకుండా పోకూడదని, గ్రామ స్థాయి సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించి సమయానికి పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. పింఛన్ అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బీసీ అభ్యర్థులకు సివిల్ సర్వీసెస్ ఉచిత కోచింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

పుట్టపర్తి, కదిలించే వార్త, అక్టోబర్ 1:

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ఏపీ స్టేట్ స్టడీ సర్కిల్ ఫర్ సివిల్ సర్వీసెస్, బీసీ భవన్, గొల్లపూడి, ఎన్టీఆర్ జిల్లా ద్వారా 2026--27 సంవత్సరానికి 3వ బ్యాచ్ సివిల్ సర్వీసెస్ పరీక్షల ఉచిత కోచింగ్ అందించనున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారిత అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత కోచింగ్‌కు అర్హత కలిగిన బీసీ అభ్యర్థులకు ప్రవేశం కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారిత అధికారి కార్యాలయం, పుట్టపర్తి, శ్రీ సత్యసాయి జిల్లాలో జూనియర్ అసిస్టెంట్ శ్రీ జి. రమేష్ను సంప్రదించి దరఖాస్తులు పొందవచ్చన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్: 9989980701ను సంప్రదించవచ్చని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ 05.10.2026 నుంచి 20.10.2026 వరకు ఉంటుందని, అర్హత కలిగిన ఆసక్తి గల బీసీ అభ్యర్థులు 20.10.2026లోపు దరఖాస్తులను తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం అర్హత కలిగిన అభ్యర్థులకు హాల్‌టికెట్లు జారీ చేసి, 27.10.2026న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున అర్హత కలిగిన బీసీ అభ్యర్థులు నిర్దేశిత తేదీలలో దరఖాస్తులు పొంది, గడువులోగా సమర్పించి, సివిల్ సర్వీసెస్ ఉచిత కోచింగ్ కార్యక్రమం ద్వారా అందించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారిత అధికారి కోరారు.

టమోటా పంటను పరిశీలించిన మంత్రి పయ్యావుల కేశవ్





ఉరవకొండ నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 01 :

అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ పర్యటించారు. కూడేరు మండలంలోని యంయం.హళ్ళి గ్రామం సమీపంలో టమోటా పంటను మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు. పంట సాగు విధానం, ప్రస్తుత దిగుబడి పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా టమోటా పంటలో పనిచేస్తున్న వ్యవసాయ కూలీలతో మంత్రి నేరుగా మాట్లాడి, వారి సమస్యలు, పని పరిస్థితులు, వ్యవసాయ పనులకు సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు రైతులకు సంబంధించిన సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వ్యవసాయ రంగ అభివృద్ధికి అవసరమైన చర్యలపై దృష్టి సారిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రైతు సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ,పంటల పరిస్థితులను స్వయంగా పరిశీలించడం ద్వారా రైతులు, కూలీల సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా క్లెయిమ్‌లు, అభ్యంతరాల గడువు పరిశీలన అక్టోబర్ 10 వరకు పొడిగింపు

-తుది ఓటర్ల జాబితా ప్రచురణ అక్టోబర్ 16న
-జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్ 01 :

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల (Claims & Objections) పరిశీలన గడువును 2026 అక్టోబర్ 10వ తేదీ వరకు పొడిగించినట్లు చీఫ్ ఎలెక్టోరల్ అధికారి వారి ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. - అలాగే గతంలో నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం తుది ఓటర్ల జాబితా ప్రచురణ తేదీని 2026 అక్టోబర్ 9వ తేదీ నుంచి అక్టోబర్ 16వ తేదీకి రీ-షెడ్యూల్ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ECI లేఖ తేది 29.09.2026 మరియు జజూా లేఖ తేది 30.09.2026 మేరకు ముఖ్యాంశాలు - నోటీసులు అందుకుని హాజరు కాని వారి నివాసానికి స్వయంగా వెళ్ళి బీఎల్ఓలు (BLOs) విచారణ జరపాలి - ప్రత్యేక పరిస్థితులలో మాత్రమే ఆన్‌లైన్ ద్వారా కూడా విచారణ చేవట్టాలి. వారి బంధువులు ఎవరైనా ఉండి సరైన ధృవ పత్రాలు సమర్పిస్తే కూడా తీసుకోవచ్చును. - ఎస్.ఐ.ఆర్ (SIR) వ్యవధిలో రాత్రి బస కేంద్రాలు (నైట్ షెల్టర్లు), కార్మిక శిబిరాలు (లేబర్ క్యాంప్‌లు), నిరుపేదల బస్తీలు/కాలనీలు, ఇళ్లు లేని నిరాశ్రయులు ఉండే ప్రాంతాలు (బస్ షెల్టర్లు, ఫుట్‌పాత్‌లు, రైల్వే స్టేషన్లు, నగరాల ప్రధాన కూడళ్లు) మరియు ప్రత్యేకించి వెనుకబడిన గిరిజన సమూహాల (PVTGs) వద్ద ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలి. - ఓటరు జాబితా నిరంతర సవరణ ప్రక్రియ (జశీత్ఱఅబశీబం ఖజూఅఱఅశీఅ) సమయంలో ఇప్పటివరకు పేర్లు నమోదు చేసుకోని లేదా మిగిలిపోయిన ఓటర్లు మరియు తొలిసారి అర్హత సాధించిన కొత్త ఓటర్ల నమోదు కోసం ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలి. - డిక్లరేషన్ ఫారమ్ అనేది కేవలం ఎస్.ఐ.ఆర్ (SIR) వ్యవధికి మాత్రమే వర్తిస్తుంది. నాన్-ఎస్.ఐ.ఆర్ (Non-SIR) వ్యవధిలో డిక్లరేషన్ లేకుండానే ప్రక్రియ ఉంటుంది. - విచారణ దశలో భాగంగా ఇప్పటివరకు అనర్హులుగా అనంతపురం జిల్లాలో ప్రస్తుతానికి గుర్తించిన 23,439 మందికి సంబంధించి మరోసారి క్షేత్రస్థాయిలో పునఃపరిశీలన (రీ-వెరిఫికేషన్) చేసి అర్హులైన వారిని జాబితాలో చేర్చాలి.